
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప అన్నమయ్య
శనివారం | 7 ఫిబ్రవరి 2026
పేజీలు 8








## కడప జిల్లా టిడిపి అధ్యక్షుడిగా భూపేష్ రెడ్డి

**కడప రూరల్ మేజర్ న్యూస్:** నేడు కడప జిల్లా టిడిపి అధ్యక్షులుగా జమ్మలమడుగు నియోజకవర్గ భూపేష్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. స్వీకారోత్సవ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత తోపాటు జిల్లాలోని నియోజకవర్గ ఎమ్మెల్యేలు, జమ్మలమడుగు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకానున్నారు. అందుకు తగ్గట్టుగా అక్కయపల్లిలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో యువత సంధ్య సర్కిల్ నుండి భారీ స్కూటర్ ర్యాలీ పార్టీ కార్యాలయం వరకు నిర్వహించనున్నారు.













# గణేష్‌కు చమర్తి స్వాగతం

-ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ పాదయాత్రకు సంఘీభావం

-ఉత్సాహంగా పాల్గొన్న టిడిపి శ్రేణులు



**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్:** సినీ నిర్మాత బండ్ల గణేష్ చేపట్టిన " ఇంటి గడప నుంచి దేవుని గడప వరకు "మహాసంకల్ప యాత్రకు రాజంపేట టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు మద్దతు ప్రకటించి ఘన స్వాగతం పలికారు. శు



క్రవారం సంకల్ప యాత్రలో భాగంగా రాజంపేటకు విచ్చేసిన నిర్మాత బండ్ల గణేష్ కి స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలుకుతూ భారీ గజమాలతో చమర్తి జగన్ మోహన్ రాజు సత్కరించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఈ సంకల్ప యాత్ర విజయవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు,స్వామి వారి ఆశీస్సులు బండ్ల గణేష్‌కు ఎల్లవేళలా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్న ట్లు జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అంతకుముందు ప్రముఖ సినీ నిర్మాత బండ్లగణేష్ పార్టీ ప్రముఖులతో కలిసి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ మిగతా 2లో



## వారాహి అమ్మవారి ఆలయంలోని విగ్రహాలు కూల్చివేతకు నిరసనగా రాస్తారోకో

3లో






## టిడిపి కార్యాల యంలో రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దర్బారు..!

**బద్వేల్ మేజర్ న్యూస్:** బద్వేల్ పట్టణంలోని శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బారు కార్యక్రమాని రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రితిష్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ప్రజలు వారి వారి సమస్యల పట్ల అధికారుల చుట్టూ తిరగకుండా మనమే ప్రజల సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రజా దర్బార్లో నియోజకవర్గానికి చెందిన ప్రజల తమసమస్యలను రితీష్ రెడ్డికి వివరించగా సంబంధిత అధికారులకు మిగతా 2లో



# గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించిన ఉన్నత అధికారులు



వీలేరు మేజర్ న్యూస్:గిరిజన బాలురగురుకుల, కోటపల్లిలోని కె.వి పల్లి ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ,పాఠశాలను శుక్రవారం మధ్యాహ్నం నెల్లూరు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐ టి డి ఏ సుజాత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యార్థులతో క్రమశిక్షణగా కలిసి మెలిసి ఉండాలి,తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో తృటిలో తప్పిన పెనుప్రమాదం



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్: ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి దేవాలయం వద్ద గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రామాలయం వద్ద ఆర్కియాలజీ వారి కోసం తెచ్చిన రేకుల షెడ్డును దింపి తిరిగి వెళుతున్న కంటైనర్ లారీ రామాలయం వెనకవైపు జాతీయ రహదారిపైకి చేరుకోగానే కడప వైపు నుండి తిరుపతికి వెళుతున్న మహారాష్ట్రకు చెందిన సఫారీ కారుకు అడ్డు రాగా ఆ కారు పక్కనే ఉన్న డివైడర్ పైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఎవ్వరికి ఏమి కాకపోవడంతో ప్రమాదం తప్పింది.

# మూడేళ్లు ఓపిక పట్టండి.. మనకు అన్ని మంచి రోజులే

-కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



పులివెందుల, మేజర్ న్యూస్:మూడు సంవత్సరాలు ఓపిక పడితే మనకు అన్ని మంచి రోజులేనని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పులివెందులలోని తన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ప్రజల విన్నతులను ఆయనే స్వయంగా బాధితుల వద్దకెళ్లి వినతులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా, మరి కొన్ని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించాలని ఎంపీ అవినాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావొస్తుందని మరో మూడు సంవత్సరాలు ఓపిక పడితే మన ప్రభుత్వం వస్తుందని అందరి సమస్యలను పరిష్కారం అవుతాయని, ఎవరు కూడా అధైర్యపడవద్దని ఆయన బాధితులకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేసి, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాష్ట్ర ప్రజలను మభ్య పెడుతోందని ఆయన ఆరోపించారు. 2024 కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఎంపీ ఆరోపించారు. చివరికి కలియుగ వైకుంఠ వెంకటేశ్వర స్వామి పై కూటమి ప్రభుత్వం రాజకీయాల చేస్తున్నారంటే? రాష్ట్ర ప్రజలే గమనించాల్సి ఉంది! ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ రాష్ట్ర నూర్ భాషా సంఘం మాజీ అధ్యక్షుడు ఓతురూ రసూల్ నియోజవర్గంలోని వైకాపా ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో టిడిపి బూత్ కమిటీల సమావేశం

- హాజరైన రామిశెట్టి ఆంజనేయులు,టి.సుదర్శన్ రెడ్డి




మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన రాష్ట్ర,జిల్లా, నియోజక వర్గ స్థాయి బూత్ కమిటీల సమావేశాలు జరిగాయి.ఈ సమావేశాలకు అన్నమయ్య (మదనపల్లి) జిల్లా నుండి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిశెట్టి ఆంజనేయులు,తెలుగు యువత రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు టి.సుదర్శన్ రెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశం ఎంతో అద్భుతంగా సాగిందని,క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణ పై అవగాహన కల్పించారన్నారు.మంత్రి నారా లోకేష్ తనదైన రీతిలో ప్రసంగించి హాజరైన నాయకులలో జోష్ నింపారన్నారు.ఈ సమావేశం ద్వారా ఎన్నో అంశాలు నేర్చుకున్నామన్నారు.మంత్రి,ముఖ్య నేతల సలహాలు,సూచనలు పాటించి బూత్ స్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. అదేవిధంగా త్వరలో జరుగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపుకై శక్తివంచన లేకుండా పనిచేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు,సీనియర్ నాయకులు మల్లికార్జున రెడ్డిలు పాల్గొన్నారు.

# గణేష్‌కు చమర్తి స్వాగతం



(మొదటి పేజీ తరువాయి)నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులు అర్పించారు. అలాగే రాజంపేటలో యాత్ర మొదలైనప్పటి నుండి ప్రత్యేక నృత్యాలతో టిడిపి శ్రేణులు అలరించాయి. అలాగే బండ్ల గణేష్,చమర్తి జగన్ మోహన్ రాజుతో పాటు మిగిలిన నాయకులు కూడా కోలాటం ఆడి గణేష్ చేస్తున్న యాత్రకు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టిడిపి కార్యాల యంలో రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దర్బారు..!



(మొదటి పేజీ తరువాయి)వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరారు.ప్రజలు తమ వ్యక్తిగత, గ్రామీణ మరియు అభివృద్ధి సంబంధిత సమస్యలను ఇంచార్జ్ గారి దృష్టికి తీసుకువచ్చారు. వాటిని శ్రద్ధగా విన్న రితీష్ రెడ్డి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని, ప్రజా సమస్యలే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లలో గుండాల కోన

-అడవి తల్లి ఒడిలో కొలువుతీరిన కర్కాటేశ్వర స్వామి

-ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించే భాగ్యం మాకు ఓ వరం

-గుండాల కోన ఆలయ చైర్మన్ బుంగటావుల రాజశేఖర్ నాయుడు





చిట్వేలి, మేజర్ న్యూస్:మూడు రోజులపాటు అత్యంత వైభవంగా అడవి తల్లి ఒడిలో వెలసిన కొండ కోనల నడుమ కొలువుతీరిన గుండాల కోన, కర్కాటేశ్వర స్వామి, దర్శనానికి వచ్చే భక్తులకు ఏర్పాట్లలో ఆలయ కమిటీ చైర్మన్ బుంగటావుల రాజశేఖర్ నాయుడు, ప్రధాన కర్త ఎం ఈశ్వరయ్య, వైస్ చైర్మన్ వై శివారెడ్డి, సెక్రటరీ బి ప్రహల్లాద, ట్రెజరర్ బి రామచంద్ర యాదవ్, ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వ యంత్రాంగం ఆలయం వద్దకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం విధులు నిర్వహించే ప్రదేశాలను ఇప్పటినుండే పర్యవేక్షించడం మొదలుపెట్టారు. ఇది ఎక్కడ ఏమి అని అనుకుంటున్నారా తిరుపతి జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, చిట్వేలి, మండల పరిధిలోని నగిరిపాడు, పంచాయతీ పెద్దూరు గ్రామం నుండి 8 కిలోమీటర్ల మేర గతంలో భక్తులు నడిచి వెళ్లేవారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామపంచాయతీకి చెందిన పెద్దలు ఆలయానికి వాహనాలు వెళ్లే దారి ఏర్పాటు చేస్తే బాగుంటుందని గత మూడు సంవత్సరాల క్రితం గుండాల కోనకు వెళ్లే దారి ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులపాటు ఈనెల 14, 15, 16, తేదీలలో అత్యంత వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇంతటి ప్రాధాన్యత ఆ ఆలయానికి ఎందుకు ఉంది. అన్న విషయం పై అక్కడ నిజరూపంతో నిరంతరం భక్తులకు దర్శనమిస్తూ అశేష భక్తకోటికి కొంగుబంగారమై నిత్య జల ధారతో సౌభాగ్యమానంగా విలసిల్లుతున్న శ్రీ శ్రీ పర్వత వర్ధిని సమేత గుండాల కోన కర్కాటేశ్వర స్వామి, దేవస్థానం అక్కడ ఉండడమే విశేషం ఆలయ చరిత్ర కథలు కథలుగా చెబుతారు. మునులు ఋషులు అప్పటిలో ఆ ప్రాంతంలో తపస్సు చేశారన్నది. పురాణాలలో పూర్వ పెద్దలు అంటూ ఉన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ కైకర్యాలను నిర్వహించాలన్న అనుమతులతో కూడినటువంటి ప్రవేశం ఉంటుంది. భక్తులు ప్రతి ఆదివారం ,సోమవారం, భక్తులు అక్కడికి వెళ్లి నిజరూప దర్శనాన్ని దర్శించుకుని ముక్తులవుతున్నారు. విశేషంగా సంతానం కొరకు భక్తులు అక్కడ స్వామి వారిని వరపడే విధానాన్ని చూస్తే నమ్మకం ఏర్పడుతుంది. కొండ కోల నుండి జల ధార పడుతున్న ప్రదేశం నుండి ఆ నీటిని సేకరించి వచ్చే భక్తులకు తాగునీరు ఏర్పాటు చేస్తారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రభుత్వ అధికారులు ఆలయ పెద్దలతో కలిసి ఏర్పాట్లలో వారం రోజుల ముందు నుండే మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కమిటీ సభ్యులు భక్తులకు ప్రజలకు స్వామివారి దర్శనానికి వచ్చేటప్పుడు ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ గ్లాసులు వంటివి తీసుకువచ్చి స్వామి వారు ఉన్న ప్రదేశంలో ఎక్కడపడితే అక్కడ వేయకుండా పర్యావరణాన్ని కాపాడాలని వారు కోరారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు సహకారం అందిస్తున్నారని మూడు రోజులపాటు విశేషంగా భక్తులకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని కమిటీ సభ్యులు తెలియచేస్తున్నారు.

# ఆహార నాణ్యత పై రాజీ లేదు - పాఠశాలలో భోజనం తనిఖీ

-ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి



వల్లూరు మేజర్ న్యూస్: రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి కడప జిల్లా పర్యటనలో భాగంగా కమలాపురం, వల్లూరు, వీరపనాయునిపల్లి ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ఏపీ మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, గురుకుల పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న భోజన వసతి, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలు తీరును అడిగి తెలుసుకున్నారు, వంటశాలలు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి ఆయన స్వయంగా అక్కడ తిని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు, విద్యార్థులతో ముఖాముఖిగా మమేకమై మాట్లాడిన చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎంతో శ్రద్ధతో మంచి మెనూ రూపొందించింది, ప్రతిరోజు, ప్రతి పూట మెనూ ప్రకారమే భోజనం విద్యార్థులకు అందాలని, కేవలం అందించడం కాదు, నాణ్యతతో ఖచ్చితంగా అందించాలని తెలిపారు, వల్లూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు అందిస్తున్న గుడ్డు గ్రాములు మెనూ ప్రకారం లేకుండా తక్కువగా ఉందని గుర్తించిన ఆయన, వెంటనే సరైన 55 గ్రాములతో గుడ్డు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతలో ఎక్కడైనా లోపాలు ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ఫుడ్ విషయంలో మీకు ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా నాకు తెలియజేయండి, 9490551117 నా నంబర్. ప్రభుత్వం మీ కోసం అందిస్తున్న ప్రతి సౌకర్యం మీకే అందేలా నేను వ్యక్తిగతంగా చర్యలు తీసుకుంటాను అని భరోసా ఇచ్చారు, జిల్లా అధికారులతో పాటు వల్లూరు మండల తహసీల్దార్ శ్రీవాణి తో పాటు మండల అధికారులు అంతా పాల్గొన్నారు.

## గ్రామీణ ఆరోగ్య పారిశుధ్య కమిటీ సమావేశం



**సుందుపల్లె మేజర్ న్యూస్:** సుందుపల్లె మండలం రాయవరం పీహెచ్ సి పరిధి లోని సొంతం వారిపల్లి అంగన్వాడీ సెంటర్ నందు డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగినది. ఇది ప్రతి నెల మొదటి శుక్రవారం జరుగుతుంది. ఈ సమావేశం నందు గ్రామంలో ఉండే ప్రజలకు మరియు గర్భవతులు పాల్గొన్నారు. డాక్టర్ మాట్లాడుతూ. ప్రతి గర్భవతి 3 నెలల లో నమోదు చేసుకోవాలని. వెంటనే 2 డోసుల గర్భ వాయువు రెండు టీకాలు వేసుకోవాలని. ప్రతి గర్భవతి 180 ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు మింగాలని. ప్రతి గర్భవతి 4 వైద్య పరీక్షలు చేయించుకోవాలని. గర్భం సమయంలో తల్లికి బిడ్డకు అదనపుఆహారం అవసరం కాబట్టి తప్పనిసరిగా పాలు గుడ్లు ఆకు కూరలు,తీసుకోవాలి. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాస్పిటల్ నందు డెలివరీ కావలెను. ప్రతి శుక్రవారం డ్రై డేపాటించాలి. నీటి పత్రాలు సుబ్రపరుచుకొని అరపెట్టుకొని. నీరు నిలువ ఉంచుకోవాలి. నీటి పాత్ర లపై మూతలు పెట్టుకోవాలి. నీటి లో లార్వా పెరగదు. కావున దోమలు తయారుకావు. ఇంటి పరిసరాల నందు నీరు నిలువ లేకుండా చూసుకోవలెను. ఈ ప్రోగ్రాము నందు ఎంపీహెచ్ ఈ ఓ వీర నారాయణ సి హెచ్ ఓ సుకన్య ఏ ఎన్ మ్ రమాదేవి. అంగన్వాడీ టీచర్ ఆశాలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులు అవకాశాలను సద్వినియోగపరుచుకోవాలి



**కడప,మేజర్ న్యూస్:** ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద బెనిఫిసరీస్ కి ట్రైనింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం కడప నగర శివార్లలో



ఉన్న కెనరా బ్యాంక్ ఆర్ఎస్ ఈటిఐ భవనము నందు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ న్యాయ వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు బిజెపి నాయకులు తోట శ్రీనివాస్ ధీరజ్ పాల్గొని, బెనిఫిషరీస్ అందరికీ యూనిఫాం ను అందజేయడం జరిగింది. అనంతరం కుట్టు మెషీన్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించి, ట్రైనింగ్ ను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి ధీరజ్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మొదటగా కెనరా బ్యాంక్ ఆర్ఎస్ ఈటిఐ డైరెక్టర్ ఆరిఫ్ మాట్లాడుతూ అందరూ ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని మీ జీవితాలని చక్కదిద్దుకోవడమే కాకుండా ఇంకొక పదిమందికి ఈ ట్రైనింగ్ కార్యక్రమాల గురించి తెలియజేయాలని కోరారు. అనంతరం ధీరజ్ మాట్లాడుతూ ఈ ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద ఇచ్చే సబ్సిడీ రుణాలను అందరూ ఉపయోగించుకొని, ముఖ్యంగా మహిళలు ఎక్కువ శాతం వీటి సహకారం తీసుకుని తమ తమ జీవితాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ యొక్క శిక్షణ కార్యక్రమాల గురించి అవేర్నెస్ ప్రోగ్రాములను కండక్ట్ చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆరిఫ్ తో స్టాఫ్ పాల్గొన్నారు.






## వారాహి అమ్మవారి ఆలయంలోని విగ్రహాలు కూల్చివేతకు నిరసనగా రాస్తారోకో

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని పెన్నానది తీరాన వున్న అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి అమ్మవారి ఆలయాన్ని గురువారం రాత్రి ఫారెస్ట్ అధికారులు జేసిబితో తొలగించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం విశ్వ హిందూ పరిషత్ వివిధ సంఘా నాయకులు, ప్రజలు అందరూ కలిసి ప్రొద్దుటూరు ఎర్రగుంట్ల రోడ్డులో రాస్తారోకో నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు చీతిరాల నాగార్జున, మారెళ్ళ మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రొద్దుటూరులోని పెన్నా నది ఒడ్డున గల వారాహి అమ్మవారి ఆలయంలో వివిధ దేవి దేవత మూర్తుల విగ్రహాలను కూల్చడం జరిగిందన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి మా హిందూ దేవాలయాల మీద అనేక దాడులు జరుగుతున్నవి ఈ నేపథ్యంలో నిన్న గురువారం రాత్రి ప్రొద్దుటూరులోని పెన్నా నది ఒడ్డున గల వారాహి అమ్మవారి ఆలయంలో అటవీ శాఖ అధికారులు హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా గుట్టుచప్పుడు కాకుండా చాలా దుర్మార్గంగా ఆలయంలోని కొన్ని విగ్రహాలను ధ్వంసం చేయడం జరిగింది అదేవిధంగా అక్కడ నిత్య పూజలు నిర్వహిస్తున్న పూజారినీ దుర్భాషలాడడం చాలా అమానుషమని మరియు హేయమైన చర్య అని వారన్నారు అటవీ శాఖ పరిధిలో ఎన్నో సంవత్సరాల నుండి ఎన్నో అక్రమ కట్టడాలు నిర్మించినప్పటికీ వాటి జోలికి పోకుండా కేవలం హిందూ దేవాలయాల మీదికి దాడి చేయడం ఎంతవరకు న్యాయమని అటవీ శాఖ పరిధిలో ఎవరు ఎటువంటి కట్టడాలు కట్టకూడదని ముందే చెప్పాలి అంతేగాని అక్కడ వెలిసిన అమ్మవారి ఆలయంలో నిత్య పూజలు అందుకుంటున్న ఆలయంలో విగ్రహాలను అటవీశాఖ అధికారులు ధ్వంసం చేయడం తగదన్నారు అటవీ శాఖ అధికారిని సస్పెండ్ చేయాలని వారన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షులు వంకదార నరేంద్రరావు, అసెంబ్లీ కోకన్వీనర్ గౌరీ,



బిజెపి నాయకులు భాస్కర్ రెడ్డి, శివ నాగిరెడ్డి, శివశక్తి పుల్లారెడ్డి,విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్,వివిధ హిందూ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### సంఘటనా స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే

కాగా ప్రొద్దుటూరు పెన్నా నది పరివాహక ప్రాంతంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన వారాహి అమ్మవారి ఆలయాన్ని గురువారం అర్ధరాత్రి ఫారెస్ట్ అధికారులు జెసిబి తో కూల్చివేశారు. ఆలయం కూల్చివేసిన ప్రదేశాన్ని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, టిడిపి శ్రేణులు, బిజెపి శ్రేణులు పరిశీలించారు. ఆలయం ఫారెస్ట్ ల్యాండ్ లో ఉన్నప్పటికీ హిందూ దేవాలయాన్ని అర్ధరాత్రి సమయంలో కూల్చివేయడం అనేది చాలా తప్పు అని ఎమ్మెల్యే తెలిపారు. ఆలయం కూల్చేసిన ప్రదేశంలోనే తిరిగి నూతన ఆలయ నిర్మాణం చేయడానికి తన సహాయ సహకారాలు అందిస్తానని, భవిష్యత్ కాలంలో అధికారుల వలన ఇబ్బందులు కలగకుండా కూడా చూస్తానని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి హామీ ఇచ్చారు. అయితే ఆలయాన్ని కూలదొసిన అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ బిజెపి నేతలు హిందూ సంఘాలు ప్రొద్దుటూరు ఎర్రగుంట్ల ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలియజేశారు.

## కాంట్రాక్టర్‌పై ఆర్టీసీ విజయం

### -ఒకే వ్యక్తికి అనేక షాపులు -ఒక వ్యక్తికి ఒకే లైసెన్స్ -తేల్చి చెప్పిన రాష్ట్ర హైకోర్టు

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ప్రభుత్వ వనరులు అవసరమైన ప్రజలకు అందాలు తప్ప ఒకే వ్యక్తికి వాటిపై గుత్తాధిపత్యం కల్పించడానికి వీల్లేదని హైకోర్టు తేల్చి చెప్పింది. ఒకే వ్యక్తికి అనేక షాపులు కేటాయించే విధానాన్ని ఏపీఎస్ ఆర్టీసీ కొనసాగించడాన్ని తప్పు బట్టింది. ప్రస్తుత కేసులో టెండర్ నోటిఫికేషన్ లోని లొసుగులను ఆధారంగా చేసుకుని పిటిషనర్ ఎర్రగుంట్ల బస్టాండ్ లో అనేక షాపులు దక్కించుకుని వాటిని థర్డ్ పార్టీలకు అక్రమంగా సబ్ లీజుకు ఇచ్చారని హైకోర్టు అభిప్రాయపడింది. కాగా ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్లలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఏడు షాపులను కలసపాడు గ్రామానికి చెందిన వి.రబ్బాని భాష అనే వ్యక్తి టెండర్ ప్రక్రియ ద్వారా ఐదేళ్ల కాలానికి లీజుకు తీసుకున్నారు. అయితే అద్దె చెల్లించకపోవడం, షాపులను థర్డ్ పార్టీకి సబ్ లీజుకు ఇవ్వడం, ఇతర టెండర్ నిబంధనలను ఉల్లంఘించారనే కారణంతో ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు 2023 నవంబర్, డిసెంబరు నెలల్లో లైసెన్సులు రద్దు చేశారు. 2024 జనవరిలో ఆ షాపులకు మళ్లీ టెండర్ నోటిఫికేషన్ ఇచ్చారు. తన లైసెన్స్ రద్దు చేయడం, మళ్లీ టెండర్ నోటిఫికేషన్ ఇవ్వడానికి సవాలు చేస్తూ అదే ఏడాది రబ్బాని భాష హైకోర్టును ఆశ్రయించారు. అయితే రబ్బాని భాష ఆశించినట్లు కోర్టు ఉత్తర్వులు వెలువడలేదు. విచారణ జరిపిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ గత నెలలో తీర్పు ఇచ్చారు. పిటిషనర్ రబ్బానీ భాష లీజు నిబంధనలు ఉల్లంఘించడమే కాక వాస్తవాలను దాచి పెట్టి కోర్టులో పిటిషన్ వేశారని కోర్టు అభిప్రాయపడింది. అలాగే 2024 జనవరి 4న ఇచ్చిన ఆర్టీసీ టెండర్ నోటిఫికేషను కూడా కొట్టివేసింది. భవిష్యత్తులో ఇచ్చే టెండర్లలో ఒక వ్యక్తికి ఒకే లైసెన్స్ అనే నిబంధన చేర్చాలని ఏపీఎస్ ఆర్టీసీ కి హైకోర్టు స్పష్టం చేసింది. గత టెండర్ లో పాల్గొన్న వారి డిపాజిట్లు తిరిగి చెల్లించాలని ఆదేశించింది. ఇదిలా ఉండగా ఎర్రగుంట్ల లోనే ఆర్టీసీ ప్రాంగణంలోని వ్యాపారుల వద్ద ప్రతినెల అద్దెలు వసూలు చేసుకుంటున్న ఆర్టీసీ అధికారులు ఇక్కడ ప్రయాణికులకు అవసరమైన సదుపాయాలపై దృష్టి సారించకపోవడం శోచనీయం. మంచినీరు, మరుగుదొడ్లు వంటి ప్రాముఖ్యత కలిగిన అంశాలపై అధికారులు స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



# ఆఖిల భారత రెడ్డి సంఘములో ఇరువురుని నియామకాలు



- యర్రగుంట్ల మున్సిపాలిటీ అధ్యక్షులుగా చెమికల పుల్లారెడ్డి
- చాపాడు యువజన విభాగం అధ్యక్షులుగా గవిరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి
- ఏబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ :** అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురిని నియమించినట్లు అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులునారుపల్లె జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అఖిల భారత రెడ్డి సంఘంలో ఇరువురుని నియమించి వారికి నియామక పత్రాలు అందజేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తెలిపారు. వైయస్సార్ కడప జిల్లాయర్రగుంట్ల పట్టణానికి చెందిన చెమికల పుల్లారెడ్డి ని యర్రగుంట్ల మున్సిపాలిటీ అధ్యక్షులుగా, చాపాడు మండలం అన్నవరం గ్రామానికి చెందిన గవిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డిని చాపాడు మండల యువజన విభాగం అధ్యక్షులుగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగారెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ వివిధ పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘము తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు. మీ నాయకత్వంలో రెడ్డి యువత, మహిళాలుఐక్యంగాముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము. రెడ్డి సమాజం ఐక్యమే మన బలం మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వకంగాకోరుకుంటున్నాముఅని తెలిపారు. పదవులుపొందినవారుమాట్లాడుతూ మా మీద నమ్మకంతోపదవులు ఇచ్చినందుకురాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్‌మోహన్‌రెడ్డి,రాష్ట్రప్రధాన కార్యదర్శి మురుకూటిరామ భూపాల్‌రెడ్డి,రాష్ట్రమహిళా అధ్యక్షు రాలు పొన్నపురెడ్డి శకుంతల రెడ్డి, జిల్లా అధ్యక్షులు మంచాలరాజశేఖరరెడ్డి,ఇతరరాష్ట్ర, జిల్లాల నాయకుల కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాంఅనివారు అన్నారు.

# ఎస్సైని కలిసిన నాయకులు : శాలువతో ఘన సన్మానం



**వేంపల్లె మేజర్ న్యూస్:** ఇటీవల బద్వేలు నుంచి బదిలీపై వేంపల్లె పోలీస్ స్టేషన్ కి ఎస్సైగా విచ్చేసిన తాహీర్ హుస్సేన్ ని జనసేన నాయకులు కలిశారు. శుక్రవారం ఎస్సై ని కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. వేంపల్లె పట్టణంలోనీ ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సమస్యని ఎస్సై దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, కేపివి రమణ తదితరులు పాల్గొన్నారు.

# బీరం ఇంట జేఈఈ మెయిన్స్ ఫలితాల పంట

### విజయాల బాటలో మరోసారి సత్తా చాటిన బీరం విద్యా సంస్థ



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** కడప,కర్నూలు జాతీయ రహదారి, కొత్తపేట సమీపంలోని బీరం శ్రీధర్ రెడ్డిజూనియర్‌కాలేజ్ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడిన జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో మరోసారి తన విద్యా ప్రతిభను నిరూపించింది. తాజాగా విడుదలైన ఫలితాల్లో కళాశాలకు చెందిన ఏడు మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రతిభ కనబరిచి విశేష విజయాన్ని నమోదు చేశారు. ఈ ఫలితాల్లో వై వరుణ్ సందేశ్ రెడ్డి 221 మార్కులు,షేక్‌మొహమ్మద్‌ఫైజాన్ 188 మార్కులు, వెంకట కార్తీక్ రెడ్డి 180 మార్కులు,శ్యాంసుందర్ రెడ్డి 155 మార్కులు,వెంకట జస్వంత్ రెడ్డి 155 మార్కులు సాధించి సంస్థ ప్రతిష్ఠను దేశస్థాయిలో మరింతపెంచారు. అలాగే మరికొందరు విద్యార్థులు బోర్డర్‌మార్క్‌కుఅతి సమీపంగా నిలవడం విశేషంగా నిలిచింది. ఇది రాబోయే రోజుల్లో మరింత మెరుగైన ఫలితాలకు బలమైన పునాదిగా మారనుంది. ఈ సందర్భంగాకరెస్పాండెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, క్రమశిక్షణ, నిరంతర శ్రమ, విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధే బీరం విద్యా సంస్థ విజయానికి మూలకారణాలనితెలిపారు. ఈఫలితాలు సంఖ్యలకే పరిమితం కాకుండా విద్యార్థుల కలలకు దక్కిన గుర్తింపుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి విజయం తమ లక్ష్యమని, వారి ఆశయాలను సాకారం చేయడమే సంస్థ బాధ్యత అని తెలిపారు. ఈ ఫలితాలు అధ్యాపక బృందం అంకితభావానికి, విద్యార్థుల ఆత్మ విశ్వాసానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. కాలేజ్ ప్రిన్సిపల్ హేమచంద్ర, స్కూల్ ప్రిన్సిపల్ శ్వేతా మాట్లాడుతూ, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమేనని విద్యార్థులు మరోసారి నిరూపించారని తెలిపారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో కూడా మెరుగైన ఫలితాలుసాధిస్తారనిపూర్తివిశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విజయాలు ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణగా నిలవడమేకాకుండా, రాబోయే విద్యార్థులకు బలమైన మార్గదర్శకంగా మారుతున్నాయి. బీరం విద్యాసంస్థ లక్ష్యాలను సాకారం చేసే శిక్షణా కేంద్రంగాతనస్థానాన్నిమరింతపటిష్టం చేసుకుంటోంది. విజేతలుగా నిలిచిన విద్యార్థులను యాజమాన్యంఅభినందించింది. ఈసందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతమైన విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసిన రితేష్ రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లి పంచాయతీలో ఏర్పాటుచేసిన మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ టిడిపిఇన్చార్జ్‌నాయకులు రితేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఆయనరైతులనుఉద్దేశించి మాట్లాడుతూ గతంలో పాస్ పుస్తకాలు కావాలంటే రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేసి, రైతుల సమస్యల పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను ఇళ్ల వద్దనే పంపిణీ చేసే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారన్నారు. ప్రతినెల 9వ తేదీ వరకు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి రైతు భూమిని సబ్ డివిజన్ చేసి పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. సంవత్సరం లోపల మండలంలోని రైతులందరికీపాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు సీతా వెంకటసుబ్బయ్య, దమ్మనపల్లె పంచాయతీ నాయకులు బ్రహ్మయ్య సత్యరాజ్ శ్రీనివాసులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ

**చెన్నూరు మేజర్‌న్యూస్:** జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినీలకు గత నవంబర్ నెలలో కంటి పరీక్షలు నిర్వహించడం



జరిగింది. ఈ పరీక్షల్లో గుర్తించిన అవసరానికి అనుగుణంగా శుక్రవారం జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో చెన్నూరు జిల్లా పరిషత్ బాలికలఉన్నతపాఠశాలలో29 మంది విద్యార్థినీలకు ఉచితంగా కంటి అద్దాలను ఎంఈఓ సునీత చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంటి అద్దాల సరైన వినియోగం,కళ్ల జాగ్రత్తలు,కంటి ఆరోగ్య పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే చెన్నూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,ఉర్దూ పాఠశాలలో 30 జతల కంటి అద్దాలు, కొండపేట ఉర్దూ పాఠశాలలో 40



జతల కంటి అద్దాలు పంపిణీ చేశారు. మొత్తం 100 జతల కంటి అద్దాలు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారిడాక్టర్ వినయ్‌కుమార్,డాక్టర్ ఎం. రాజశేఖర్,ఎంఈఓసునీత, ప్రధానోపాధ్యాయులు విజయ్ ప్రసాద్,అప్తమాలిక్,అధికారి కె. సుధాకర్ రెడ్డి,హెల్త్ సూపర్వైజర్ సుబ్బారామయ్య,హెల్త్ ఆఫీసర్ నరసయ్య,ఏఎన్ఎం రెడ్డమ్మ, ఆశా కార్యకర్త రాజేశ్వరి, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# కార్యకర్తలను అన్ని విధాల ఆదుకుంటాం

### తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మేజర్‌న్యూస్;** అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు కార్యకర్తపై ఉందని ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారి నుంచి అర్జీలను చమర్తి జగన్ మోహన్ రాజు స్వీకరించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ఉండాలన్నారు. అదేవిధంగా ఆయనమాట్లాడుతూ సూపర్-సిక్స్‌వంటిపథకాలను అమలు చేస్తున్నామని గ్రామస్థాయిలో ప్రతికార్యకర్త పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

# విద్యాంజలి 2.0 ప్రభుత్వ పాఠశాలకు వరం

### మండల విద్యాశాఖ అధికారి రమాదేవి



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** విద్యాంజలి 2.0 అనేది ప్రభుత్వ, ప్రభుత్వ సహాయక పాఠశాలలను బలోపేతం చేయడానికి ఒక వరం లాంటిదని మండల విద్యాశాఖ అధికారి 2 రమాదేవి పేర్కొన్నారు. శుక్రవారం ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన సీకే దీన్నే ప్రభుత్వ పాఠశాలలో విద్యాంజలి పైన మాట్లాడుతూ పాఠశాలలు సమాజం మధ్య అనుబంధం పెంచడం ద్వారా విద్య యొక్క నాణ్యతను పెంపొందించేందుకు విద్యాంజలి అనేది ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. భారత మానవ వనరుల అభివృద్ధి ద్వారా 2016లో విద్యాంజలి అనే కార్యక్రమం రూపొందించబడిందన్నారు. స్వచ్ఛంద సంస్థలు, సేవకులు నిర్దిష్ట పాఠశాలలను ఎంచుకోవడం వలన అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుబ్బరాయుడు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 27 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ

### - కంటి వైద్య నిపుణులు చంద్రమౌళి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోని దువ్వూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 27 మంది విద్యార్తులకు కంటి అద్దాలు ఉచితముగా ఇవ్వడమైనది. ఈ సందర్బంగా ఆఫ్తాలామిక్ ఆఫీసర్ జి.చంద్రమౌళి మాట్లాడుతూ జాతీయ అందత్వ నివారణలో భాగంగా విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికీ కంటి అద్దాలు ఇస్తున్నట్లు తెలిపారు కంటి ఆరోగ్యశీ పట్ల విధ్యా ర్థులు జాగ్రత్త లు తీసుకోవాలి అని మంచి పౌ స్టిహారము తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్‌భాస్కర్,జిల్లాపరిషత్‌హైస్కూల్‌ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, పాఠశాలలోని ఉపాధ్యాయలు , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హారతి , ఏఎన్ఎంవనజ,సుజిలలిత,ఆశాకార్య కర్త సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నేరాలపై ప్రజలకు అవగాహన అవసరం

చిట్వేలు ఎస్సై వినోద్ కుమార్



**చిట్వేలు, మేజర్‌న్యూస్;** నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు గ్రామ సందర్శన కార్యక్రమం తిరుపతి జిల్లా, ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని. చిట్వేలు ఎస్సై వినోద్ కుమార్, వెల్లడించారు. శుక్రవారం, రాత్రి గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించాల న్నారు. ఫైబర్ నేరాలపై అవగాహన అవసరమన్నారు. సెల్ ఫోన్ల ద్వారా వచ్చే మెసేజ్లు ఓటీపీలు వాడడం సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడడం వంటి వాటిపై పూర్తి అవగాహన గ్రామాలలో అవసరం అన్నారు. మన ఊరు నుండి పట్టణానికి వెళ్లేటప్పుడు గాని ప్రధాన రహదారిపై బైక్ పై వెళ్లాలంటే హెల్మెట్ తప్పనిసరి ధరించి ప్రాణ రక్షణగా ఉంటుం దన్నారు. చైన్ స్నాచింగ్ వంటి వాటిపై జాగ్రత్తలు పాటిం చడం అవసరం అన్నారు. కొత్త వ్యక్తులు గ్రామాలలో తిరిగేటప్పుడు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారంఇవ్వాలని తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధనలు చట్టాలపై అవగాహన ప్రజల్లో పెంపొందించేందుకు ఈ యొక్క కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలుతలెత్తిన అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న పోలీసులకు సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రిపురంలో ఘనంగా జెడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం



**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కామన్ మ్యాన్ కార్పొరేట్ స్కూల్), సింహాద్రిపురంలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పో రెడ్డి ప్రభాకర్ రెడ్డి, రఘునాథ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు. విద్య వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాక సమాజ భవిష్యత్తును నిర్మించే శక్తి అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వ పాఠశాలల పాత్ర అమోఘమని కొనియా డారు. వేడుకల్లో పాఠశాల కమిటీ చైర్మన్ పి.జి. శ్వేత, సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ , ఎంపిడిఓ శ్రీనివాసుల రెడ్డి ప్రత్యేక అతిథులుగా పాల్గొని విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ ప్రభు అధ్యక్షత వహించి, పాఠశాల సాధించిన విద్యా ప్రగతి, విద్యార్థులవిజయాలు, భవిష్యత్ లక్ష్యాలపై సమగ్ర నివేదికను సమర్పించారు. విద్యార్థుల పరేడ్, స్వాగత గీతాలు, ప్రసంగాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చివరగా గౌరవ అతిథులను సన్మానించి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

# క్రమశిక్షణ, సేవా భావానికి ప్రతీక స్కౌట్

- స్కౌట్ శిక్షణతో బంగారు భవిష్యత్తు
- ద్వితీయ సోపాన్ శిక్షణ ముగింపు సమావేశంలో తహశీల్దార్ నరసింహ కుమార్




**రాయచోటి ప్రతినిధి మేజర్ న్యూస్:** క్రమశిక్షణ, సేవా భావానికి ప్రతీక స్కౌట్ అని రాయచోటి తాసిల్దార్ నరసింహ కుమార్ అన్నారు. రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డు మార్గాన ఉన్న అర్చన కళాశాలలో ఈనెల 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు 5 రోజులపాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు నిర్వహించిన ద్వితీయ సోపాన్ శిక్షణ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్కౌట్ శిక్షణతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు సమకూరుతుందన్నారు. స్కౌట్ లోచేరడంద్వారావిద్యార్థిదశనుండే తల్లిదండ్రులతో, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడానికి అవకాశం ఉంటుందన్నారు. నిజజీవితంలో విద్యార్థులు ఎదుర్కొనే సవాళ్లను అధిగమించడానికి స్కౌట్ శిక్షణ తోడ్పడుతుం దన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి మాట్లా డుతూ రోడ్డు ప్రమాదాల జరిగినప్పుడు ప్రథమ చికిత్సఅందించి సమీపంలోని ఆసుపత్రికి చేర్చడం, గ్రామాల్లో జరిగే వివిధ కార్యక్రమాల సమయంలో స్వచ్ఛందంగా సేవలందించడం, మంచి అలవాట్ల గురించి ఈ శిక్షణలో నేర్పించడం జరిగిందన్నారు. స్కౌట్ నందు చేరి శిక్షణ పూర్తి చేసుకున్న విద్యా ర్థులకు విద్యా, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. అనంతరం అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు 5 రోజులపాటు స్కౌట్ లో చేరడం వల్ల శారీరిక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం అలబడుతుందన్నారు. శిక్షణకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లీడర్ ఆఫ్ ది కోర్స్ లక్ష్మీకర్, హెచ్ డబ్ల్యు బి నిర్మల, స్కౌట్ మాస్టర్లు చినబాబు, జాఫర్ సాదిక్ , ఈశ్వరయ్య, నితిన్ రెడ్డి , గైడ్ కెప్టెన్లు సుజాత, గోవిందమ్మ, ధనలక్ష్మి , సాయి కిరణ్ కుమారి, మంజు ప్రవీణ, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటిరెడ్డి మహిళా కళాశాలలో రెండు రోజుల ఎన్సిసి శిక్షణ

ఎన్సిసి ద్వారా క్రమశిక్షణ, నాయకత్వం పెంపొందుతుంది

ప్రిన్సిపాల్ డా. సలీం భాషా



**కడప మేజర్ న్యూస్ :** కడప నగరంలోని కోటిరెడ్డి మహిళా కళాశాలలో 5 ఆంధ్ర ఎన్సిసిబెటాలియన్,తిరుపతివారిఆధ్వర్యంలోకళాశాల ఎన్సిసి యూనిట్ లో రెండు రోజుల పాటు శిక్షణా తరగతులు విజయవంతంగా నిర్వహించి నట్లుకళాశాల ఎన్సిసి సిటిఓ వి. హిమకుమారి తెలిపారు, ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్సిసి బి, సి సర్టిఫికెట్ పరీక్షలకు సంబంధించిన థియరీ మరియు డ్రిల్ క్లాసులను 5 ఆంధ్ర బెటాలియన్‌కు చెందిన పి.ఐ స్టాఫ్ పర్వీన్ సింగ్, సింగర్ సింగ్‌లు చక్కగా నిర్వహించారని ఆమె వివరించారు, ఈ తరగతులద్వారాక్యాడెట్లలోపరీక్షలపై అవగాహనతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణమరింతమెరుగుపడుతుందనిపేర్కొన్నారు,ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా మాట్లాడుతూ ఎన్సిసి అనేది విద్యార్థులలో క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలను పెంపొందించే శక్తివంతమైన వేదికఅనిఅన్నారు,ఎన్సిసిశిక్షణవల్లవిద్యార్థులుభవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని తెలిపారు, ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్సిసి సిటిఓవి.హిమకుమారి, అధ్యాపకులు మరియు ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు..

# వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**పోరుమామిళ్ళ మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠ శాలల్లో చదివే విద్యార్థులకు ప్రోత్సాహం అందిం చటమే తమ సంస్థ ధ్యేయమని వివేకానంద ఫౌండేషన్ సంస్థ గౌరవ సలహాదారులు రాజోలి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి మరియు ఇంటర్ చదువుతున్న 110 మంది విద్యార్థినులకు పబ్లిక్ పరీక్షలు వ్రాయడానికి అవసరమైన అట్టలు, పెన్నులు, స్కేల్లు , పౌచ్ లు వంటి స్టేషనరీ సామాగ్రిని వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ సలహాదారులు రాజోలి శ్రీధర్‌రెడ్డి,వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం కలిగి, ఆత్మన్యూనత వీడాలని బాలికలకు సూచించారు. పేదరికాన్ని జయించడానికి చదువే కీలకమన్నారు. లక్ష్యాన్ని చేరుకోవడానికి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ. నాగ మల్లేశ్వరి, ఉపాధ్యాయునిలు, సంస్థ ప్రతినిధులు కె. మద్దిరెడ్డి, పి. శ్రీనివాస రెడ్డి, యం. రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మహిళల బద్రతే లక్ష్యం

- సిఐ టి.నరసింహులు
- శక్తి యాప్ పై అవగాహన



**వేంపల్లె మేజర్ న్యూస్:** మహిళల బద్రతే పోలీసుల లక్ష్యమని వేంపల్లె సీఐ టి.నరసింహులు అన్నారు. శుక్రవారం మండలంలోని పాములూరు గ్రామ ప్రజలకు మహిళా బద్రత, శక్తి యాప్, బాల్య వివాహాలు, వరకట్న వేధిం పులు, పోలిస్ హెల్ప్ లైన్ 112, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలిస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, బాల్య వివాహాలు అరికట్టేందుకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మహిళలు, చిన్నారులు అత్యవసర సమయంలో సహాయం కోసం వివిధ హెల్ప్ లైన్ నెంబర్లను సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంచి ప్రవర్తతోనే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్;** సంస్కృత ఉన్నత పాఠశాలలో జరిగిన ఫేర్వెల్ డే సెలబ్రేషన్ కళాత్మ కంగా ఉందని ప్రతి విద్యార్థి మంచి ప్రవర్తన కలిగి ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని, ఉపాధ్యాయులు నిస్వార్థంతో పనిచేసినప్పుడే పాఠ శాల 10 తరాలు మనుగడ ఉంటుందని మండల విద్యాధికారి చక్రధర్ రాజు తెలిపారు మంచి లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధనలో వెనుక పడకుండా ఏ కోర్సులో జరిగితే ఎలాంటి జీవితం ఉంటుందో విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ గురించి మండల విద్యాధికారి నాగర్ తిరుమల రావు విశ్లేషణకంగాతెలిపారు. అలాగేపాఠశాల దాదాపుగా 50 సంవత్సరాలు కావస్తున్న విద్యార్థులతో కల కలాడుతూ మా పాఠశాల విద్యార్థులే కళాశాలలో ర్యాంకులు సాధిస్తూ ఉన్నతమైన జీవితాలతో దేశ విదేశాలలో చదువుతున్నారని ప్రధానోపాధ్యాయులు వరదా రెడ్డి తెలిపారు. మా కళాశాలకు వచ్చి చదివే ఈ పాఠశాల విద్యార్థులు ఫస్ట్ సెకండ్ థర్డ్ ర్యాంకులతో గత రెండు సంవత్సరములుగా అలరారుతోందని కనుక సంస్కృత పాఠశాల అంటే మంచి విజ్ఞానవంతులైనటువంటి పాఠశాలని ఎస్ బి వి డి సభా జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ అద్దేపల్లి బాలాజీ రాజు అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో బిజెపి మురళీధర్ ,సభా సంస్థల అధినేత నూకల శ్రీరాములు, సంస్కృత పండిట్ స్రవంతి, భాను ప్రకాష్, ఓబులేసు, గౌసియా, కృష్ణ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ



**నందలూరు మేజర్‌న్యూస్:** కడప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అటెండన్స్ రిజిస్టర్, రికార్డు లు,ఫార్మశీ రూమ్, ల్యాబ్, కాన్పుల రూమ్ పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం నాగిరెడ్డిపల్లె 1 సచివాలయం పరిధిలోని పోలీస్ స్టేషన్ వెనకవైపు ఉన్న కట్ట పైన ఏరియాలో ఫ్రైడే- డ్రై డే సందర్బంగా కీటకజణిత వ్యాధులు మలేరియా, డెంగ్యూ, స్క్రబ్ టైఫాస్ వాటి నివారణ గురించి తెలియజేశారు. ఆరోగ్య సిబ్బంది కి తగు సూచనలు చేశారు. ఈ సందర్బంలో డాక్టర్ శరత్ కమల్, సి హెచ్ ఓ లు వెంకట నారాయణ, మలేరియా సబ్యూనిట్ అధికారి సుబ్బారాయుడు, సీనియర్ ఎంతమలోజిస్ట్ ఖాజామొహిద్దీన్, హెల్త్ సూపర్వైసర్ రాఘవ , సునీల్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ మధు ఆరోగ్య సబ్బంది పాల్గొన్నారు.

## నేడు పులివెందులలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**పులివెందుల మేజర్‌న్యూస్:** శనివారం ఉదయం 9గంటల నుండి 11 గంటల వరకు 33/11 కేవీ కదిరి రోడ్డు సబ్‌స్టేషన్,పెద్ద రంగాపురం సబ్‌స్టేషన్, ఉలిమెళ్ళసబ్‌స్టేషన్,జగనన్న హౌసింగ్ కాలనీ సబ్ స్టేషన్ లలో మెయింటెనెన్స్ వర్క్ ఉన్నందున ఈ సబ్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగును.కావున రైతులు మరియు వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుచున్నాను.విద్యుత్ ఏ ఈ కే. రమేష్ తెలిపారు

## ఫిబ్రవరి 10 నుంచి ఆర్ఆర్‌బి ఫ్రీ కోచింగ్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆర్.ఆర్.బి. గ్రూప్ డి, ఎన్‌టిపిసిలకు ఫ్రీ కోచింగ్ ను ఫిబ్రవరి 10 వతేదీ మంగళవారం నుంచిజనవిజ్ఞానవేదికకార్యాలయం ఎస్-30, ఎస్-31 నందు ఇవ్వనున్నట్లు జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్. సునీతతెలిపారు. ఈ సందర్బంగా వారు పోస్టర్స్‌ని ఆవిష్కరించారు. కోచింగ్‌ని అనుభవం కలిగిన ఫ్యాకల్టీ లతో ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. కోచింగ్‌కి హాజరు కావలనే వారు 9705333305 నెంబర్ కి కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోగలరు. కార్యక్రమం లో జిల్లా గౌరవ సలహాదారులు వై. గోపినాథ్ రెడ్డి, లెక్చరర్ లక్ష్మీనారాయణ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడు జి.టి. ఈశ్వరయ్య, కార్యదర్శి బాలసుందర్, చెకుముకి కన్వీనర్ రవిబాబు, జెవివి నాయకులు నరేష్, సుచరిత, కవిత, లావన్య తదితరులు పాల్గొన్నారు.

## భూ రికార్డుల డిజిటలైజేషన్‌తో రైతులకు మేలు

– తాహసిల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూరీ సర్వే కార్యక్రమం రైతులకు ఎంతో లాభదాయకమని, దీనివల్ల భూ రికార్డుల్లో పారదర్శకతపెరుగుతుందని తాహసిల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో నిర్వహిస్తున్న నాలుగో విడత రీ సర్వే పనులను ఆయన శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ సంజీవరెడ్డిమాట్లాడుతూ రీసర్వే ద్వారాభూ రికార్డులన్నీ పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేయబడుతున్నాయని తెలిపారు. దీనివల్ల రైతులకు తమ భూమిపైస్పష్టమైనహక్కులు లభిస్తాయన్నారు. శాస్త్రీయ పద్ధతిలో జరుగుతున్న ఈ సర్వే ద్వారా హద్దుల తగాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందిఆన్‌లైన్ డిజిటలైజేషన్ వల్ల రికార్డులట్యాంపరింగ్‌కుఅవకాశం ఉండదని ఆయన వివరించారు. కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ కరిముల్లా, మండల సర్వేర్‌మదన్‌మోహన్‌రెడ్డి,వీఆర్వోరవీంద్ర,వీఆర్ఏ,స్థానికరైతులు పాల్గొన్నారు.


## ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎఫ్‌పిఓ సభ్యులకు అవగాహన కార్యక్రమం



**రాజంపేట, మేజర్‌న్యూస్;** అన్నమయ్య జిల్లా బీజేపీ పార్లమెంట్ అధ్యక్షుల కార్యాలయంలో ఏకలవ్య ఫౌండేషన్‌ఆధ్వర్యంలోఅన్నమయ్య జిల్లా లోనిపుల్లంపేట,పెనగలూరు,నందలూరు, సిద్ధవటం మండలాల్లో పనిచేస్తున్న ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీలిమిటెడ్‌డైరెక్టర్లు, సభ్యులు, ఇతర రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ సీబిబివో ప్రాజెక్ట్ డైరెక్టర్ యాదవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, నాలుగు మండలాల ఎఫ్‌పిఓ సభ్యులకు ఎఫ్‌పిఓ లను ఎలా సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి,వాటిద్వారారైతులకుకలిగే ఉపయోగాలు, ఎఫ్‌ఈఓల ద్వారా నిర్వహించగల వ్యాపార అవకాశాలు, కేంద్ర ప్రభుత్వంనుంచి లభించే నిధులు మరియు పథకాల వివరాలను సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా రైతులు సంఘటితంగా పనిచేస్తే మార్కెటింగ్, ఇన్‌పుట్ సరఫరా, విలువ జోడింపు వంటి రంగాల్లో మంచి లాభాలు పొందవచ్చని ఆయన తెలిపారు. అలాగే ఎఫ్‌పీఓల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ అడ్వైజరీ ట్రస్ట్ సభ్యులు శ్రీమతి సాయి లక్ష్మీ, సీబిబివో ప్రాజెక్ట్ డైరెక్టర్ యాదవ రెడ్డి, సీబిబివో ప్రాజెక్ట్ మేనేజర్ సతీష్,సీబిబివో ఎంఐఎస్ ఎక్స్‌పర్ట్ జయదేవ్,పీజీఎస్ ఇండియా ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ వీరయ్య, అన్నమయ్య జిల్లా రీజియన్ కోఆర్డినేటర్ శశి కుమార్ రాజు,పుల్లంపేట ఎఫ్‌పిఓ చైర్మన్ పెంచల్ రెడ్డి,నందలూరు ఎఫ్‌పిఓ చైర్మన్ శ్రీనివాస రాజు తో పాటు ఇతర డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.



# పెచ్చు లూడుతున్న ఆర్టీసీ బస్టాండ్ స్లాబ్



### పట్టించుకోని ఆర్టీసీ ఉన్నత అధికారులు



**కడప సిటీ మేజర్‌న్యూస్** : కడప జిల్లా కేంద్రమైన ఆర్టీసీ బస్టాండ్ నిత్యం వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు కొనసాగిస్తూ బస్టాండ్ అంతా రద్దీగా ఉంటుంది ముఖ్యంగా పండగ సీజన్లలో రెట్టింపు స్థాయిలో రద్దీగా ఉంటుంది బస్టాండ్లో భద్రతను ఆర్టీసీ ఉన్నత అధికారులు గాలికి వదిలేసారని ప్రయాణికులు వాపోతున్నారు నిన్నటి రోజున బస్టాండ్ పీ 17 సి గది దగ్గర ఉన్నపలంగా స్లాబ్‌ఒక్కసారిగా పిచ్చులూడి క్రింద పడిపోవడంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురి అయ్యారు ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తృటిలో తప్పిపోయింది లేకపోతే తల మీద దెబ్బలు తగిలే అవకాశం ఉండేది ఇప్పటికైనా ఆర్టీసీఉన్నతాధికారులు ముందస్తుగా మరమ్మత్తులు చేయడంలో దృష్టి సారించలేదని ప్రయాణికులంటున్నారు అదేవిధంగా బస్టాండ్ ఆవరణంలో ఉన్న బాడుగ గదులన్నీ కూడా ఇలాగే పెచ్చులూడి కింద పడుతున్నాయని బాడుగ గదులు నిర్వహిస్తున్న వారు వాపోతున్నారు బస్టాండ్ ఆవరణంలో ఖాళీ గదులుటెండర్‌వేసినవారికే గదులు కేటాయించకుండా ఆర్టీసీఅధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనిస్రవంతిఅనే మహిళ వాపోయింది అదేకాకుండాబస్టాండ్‌లోఅధికధరలకుఅమ్ముతున్న కూడా వారిపై ఎలాంటిచర్యలుతీసుకోవడం లేదని ప్రయాణికులుచర్చించుకుంటున్నారుకొత్తగా వచ్చిన ఆర్టీసీ ఈడీదృష్టిసారిస్తారనిప్రయాణికులు కోరుతున్నారు.

## పుల్లంపేటలో నంద్యాల డెమో ప్యాసింజర్ ట్రైన్‌కు నిలుపుదల చేయాలి

- రైల్వే స్టేషన్ మాస్టర్‌కు సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి వినతి
- వేలాది ప్రజలకు ప్రయోజనం

**పుల్లంపేట మేజర్ న్యూస్ :**
తిరుపతి జిల్లాపుల్లంపేట రైల్వే స్టేషన్‌లో నంద్యాల డెమో ప్యాసింజర్ రైలును కనీసం రెండు నిమిషాల పాటు నిలుపుదల చేయాలని కోరుతూ పుల్లంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి , బీజేపీ మండల నాయకుడు తోట మోహన్ గారు, నాగిరెడ్డి హరినాద్ రెడ్డి, సయ్యద్ షామీర్ తదితరులు కలిసి రైల్వే స్టేషన్ మాస్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, పుల్లంపేట మండలంలో సుమారు 50 వేల జనాభా నివసిస్తున్నారని, నంద్యాల డెమో ప్యాసింజర్ ట్రైన్ నిలుపుదల జరిగితే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు,



రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ముఖ్యంగా పుల్లంపేట తిరుపతి జిల్లాలో భాగంగా ఉండటంతో ప్రజలు తరచూ జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. అలాగేఈ ప్రాంతంలో వ్యవసాయాధారిత కుటుంబాలు ఎక్కువగా ఉండటంతో రైతులు తమ పంటలు, వ్యవసాయ ఉత్పత్తులను రవాణా చేసుకునేందుకు ట్రైన్ నిలుపుదల ఎంతో ఉపయుక్తమవుతుందని పేర్కొన్నారు. పుల్లంపేట మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు కూడా ఈ నిలుపుదల వల్ల ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ వినతిని రైల్వే ఉన్నతాధికారులకు కూడా పంపినట్లు తెలిపారు. గుంతకల్ డిఆర్ఎం,సికింద్రాబాద్ జిఎంకి మెమొరాండం పంపించి ప్రజల అవసరాన్ని తెలియజేసినట్లు పేర్కొన్నారు. త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని నాయకులు కోరారు.

## స్వచ్ఛభారత్ నీ చిరునామాకు దారేది?

### పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమా?



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :**
రైల్వే కోడూరు పట్టణంలోని చిట్వేల్ రోడ్డు నందు జడ్పీహెచ్ గర్ల్స్ హై స్కూల్, కళాశాల ముంగిట చెత్తను గత రెండు రోజుల నుంచి అక్కడే నింపబడింది. సహజంగానే ఆ రోడ్డులో హై స్కూల్ విద్యార్థులు, చిన్నారుల హాస్పిటల్స్, గౌర్నమెంట్ హాస్పిటల్ జన సందోహంతో రద్దీగా ఉండడంతో ఆటో లతో సహా స్కూల్ ముందు ఆపుతూ విద్యార్థులకు ప్రజానీకానికి అసౌకర్యం కలిగిస్తున్నట్లు స్థానికులుఆరోపణలుచేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ గత రెండు రోజుల నుంచి అక్కడ ఉండే చెత్తను పంచాయతీ అధికారులు కానీ సంబంధిత అధికారులు ఈ విషయాన్ని గమనించి పరిశుభ్రం చేసి విద్యార్థులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. రోడ్డు విశాలంగా లేనందున హై స్కూల్ పిల్లలకు ప్రజలకు దుర్వాసన కొడుతూ ఉన్నా, ఎవరు పట్టించుకునే పాపాన పోలేదని స్థానికుల ఆరోపణ. చిట్వేలరోడ్డులోజనసమూహంఎక్కువగా ఉన్నందున వన్ వే ట్రాఫిక్ తీసుకువస్తే ప్రజలకు విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పంచా యతీ అధికారులు గత రెండు రోజుల నుంచి స్కూల్ ముంగిట ఉన్న చెత్తను చూశారా, మరిచారా, గాలికి వదిలేసారా ఏదిఏమైనా,ముఖ్యంగా విద్యార్థులకు చిన్న పిల్లలకు ఆ చెత్త దుర్వాసనతో అనారోగ్యాలు పాలయ్యే అవకాశాలుమెండుగాఉన్నాయని తెలిపారు. ఒక పక్క రాజకీయ నాయకులు అధికారులు స్వచ్ఛ భారత్ పరిరక్షణ అంటూ నినాదాలతో హోరితిస్తూ , స్వచ్ఛభారత్‌అనే పదానికి విలువ అనేది లేకుండా పోయిందని, ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి, ముఖ్యంగా స్కూల్ ముంగిట చెత్తను వేయనీయకుండాపటిష్టంగా చర్యలు తీసుకునేటట్లు చూడాలని స్థానికులు ఆరోపిస్తున్నారు .

## చెన్నూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యాంజలి 2.0 ట్రైనింగ్



**చెన్నూరు మేజర్ న్యూస్:** చెన్నూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యాంజలి 2.0 ట్రైనింగ్ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ప్రేమంత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రేమంత్ కుమార్‌మాట్లాడుతూ విద్యాంజలి 2.0 కార్యక్రమం ప్రధానఉద్దేశం పాఠశాలలతో సమాజాన్ని మమేకం చేయడమేనని తెలిపారు. సమాజంలో "పాఠశాల మాదే" అనే భావన ఏర్పడినప్పుడే విద్యా ప్రగతి బలంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ముందుండి వాలంటీర్ రిజిస్ట్రేషన్ చేయించాలనిసూచించారు. అలాగేజిల్లాలో అధికంగా రిజిస్ట్రేషన్ చేసిన మూడు మండలాలకు జిల్లా స్థాయిలో అత్యుత్తమంగా నిలిచిన మండలానికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సత్కారంతో పాటు నగదుబహుమతులుఅందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి-2 సునీత మాట్లాడుతూ తమ మండలం నుంచి బహుమతులు అందుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేస్తామనిహామీఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆర్‌పీలుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామనపల్లి ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరి, ప్రాథమికోన్నత పాఠశాల జి.ఓబులంపల్లి ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామి సీఎంకు డిప్యూటీ సీఎంకు మంచి బుద్ధిని ప్రసాదించు

వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళ కార్యదర్శి ఏకుల రాజేశ్వర్ రెడ్డి



**కడప మేజర్‌న్యూస్ :** శ్రీ వెంకటేశ్వర స్వామి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కు మంచి బుద్ధుని ప్రసాదించాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ తిరుమల తిరుపతి లడ్డులో కల్తీ జరిగిందని విష ప్రచారం చేసి దేవునికి ప్రజలకు మనోభావాలు దెబ్బతీశారని ఆ పాపం శాపంగా వారికి తగలకుండా క్షమించండి ప్రభువు అంటూ శ్రీ వెంకటేశ్వర స్వామి వేడుకున్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కల్తీ లడ్డుపై చేసిన ఈ వ్యాఖ్యలు అంతా ఇంత కాదు, నాన్న యాగ చేశారన్నారు. చివరకుకల్తీ జరగలేదని కోర్టు మొట్టకాయలు కొట్టిన వీరికి బుద్ధి రాలేదని ఆ దేవదేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామిని మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వానికి బుద్ధి రావాల కోరుకుంటున్నా మన్నారు. మాజీ ముఖ్యమంత్రిజగన్మోహన్‌రెడ్డిఎప్పటికీ తప్పుచేయుడు ఎవరిని తప్పు చేయనీడని తెలిపారు. 2023 ఎలక్షన్లో జగన్మోహన్ రెడ్డికి 11 సీట్లు కూటమినేతలకు 164 సీట్లు ఎలా వచ్చాయని ప్రజలు డైలమాలో ఉంటే వారి అటెన్షన్ డైవర్ట్ చేయడానికికల్తీలడ్డువిష ప్రచారం చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని ప్రపంచంలోనే హిందువులందరికీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ క్షమాపణచెప్పాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తిరుమల లో ఎలాంటిఅపచారాలు జరగలేదని నేడు తిరుమలలో ఆరు మంది చనిపోవడం చిరుతపులి చంపడం అనేక ఆవులు చనిపోవడం త్రాగుబోతులు గుడిని అపవిత్రం చేయడము ఇలాంటి బయటికి రాని విషయాలు ఎన్నో ఉన్నాయని ఆరోపించారు.

## చెక్క రాజా – రాణి బొమ్మలకు జీఐ ట్యాగ్ కోసం దరఖాస్తు

– మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి



**కురబలకోట,మేజర్ న్యూస్ :** దక్షిణ భారతదేశం అంతటా సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన,ఎర్రచందనంతో తయారు చేసిన శతాబ్దాల నాటి తిరుపతి జిల్లాలోని లక్ష్మీగారిపల్లి రాజా – రాణి చెక్క బొమ్మలకు మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ, మదనపల్లెలోని మిట్స్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (మిట్స్ – ఐపీఎఫ్సి) వారు భౌగోళిక సూచిక (జీఐ) ట్యాగ్ కోసం చెన్నై జీఐ రిజిస్ట్రీకి సమర్పించినట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. లక్ష్మీగారిపల్లి బొమ్మలు ఆంధ్రప్రదేశ్,తమిళనాడు మరియు కర్ణాటకలో ప్రసిద్ధి చెందాయని మరియు సాంప్రదాయకంగా పెళ్లికూతుళ్లకు వివాహ బహుమతిగా ఇస్తారని,వారి బొమ్మల కొలువు సేకరణలో మొదటి భాగంగా ఉంచుతారన్నారు. రిజిస్ట్రీకి సమర్పించిన పత్రాల ప్రకారం,లక్ష్మీగారిపల్లి రాజా–రాణి చెక్కబొమ్మల కళ తిరుపతి జిల్లాలోని సెట్టిగుంట పరిసర ప్రాంతాలలో కేంద్రీకృతమై ఉందని,ఈ జీఐ దరఖాస్తును శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఆర్టిస్టిక్ వుడెన్ టాయ్స్ వర్కర్స్ ఇండస్ట్రియల్‌కో–ఆపరేటివ్‌సొసైటీ పేరుపై దాఖలు చేసినట్లు ఆయన న్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ మిట్స్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (మిట్స్ – ఐపీఎఫ్సి) మిట్స్ ఆర్‌అండ్‌డి సెల్‌యొక్కచురుకైనప్రయత్నాలను మిట్స్ యూనివర్సిటీ వ్యవస్థాపక ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్వైసర్ (ఆర్ అండ్ డి) డాక్టర్ తులసీరామ్ నాయుడు,అసోసియేట్ డీన్ (ఆర్ అండ్ డి) డాక్టర్ పి.శివయ్య,అధ్యాపక సభ్యులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యపై ఇర్ఫాన్ భాష ధర్నాతో కదిలిన మున్సిపల్ యంత్రాంగం

- చౌడేశ్వరి నగర్ నుండి గంగమ్మ దేవాలయం వరకు నూతన పైప్‌లైన్ పనులకు ప్రక్రియ ప్రారంభం
- కొత్త పైప్ లైన్ వేసే వరకు పోరాటం ఆగదన్న ఇర్ఫాన్



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలో నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యపై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ భాష ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా ఫలితంగా మున్సిపల్ యంత్రాంగం స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టే పరిస్థితులపై ఇర్ఫాన్ భాష చేసిన ఆందోళన, ఒత్తిడి కారణంగా అధికారులుసమస్యను అత్యవసరంగా పరిగణించాల్సి వచ్చింది. ఇర్ఫాన్ భాష డిమాండ్ మేరకు పట్టణంలోని 10, 11, 12, 13 వార్డులకు శుద్ధమైన తాగునీరు అందేలా తక్షణ చర్యలు చేపట్టారు. ఆయనఆందోళన అనంతరం మున్సిపల్ కమిషనర్ అధికారులకు మరమ్మతు పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేయగా, కమిషనర్ పర్యవేక్షణలో మున్సిపల్ సిబ్బంది పనులు ప్రారంభించారు. చౌడేశ్వరి నగర్ నుంచి గంగమ్మ దేవాలయం వరకు 10, 11, 12, 13 వార్డులకు సరఫరా అయ్యే ప్రధాన నూతన నీటి పైప్ లైన్ పనులు వారం రోజుల్లో అనుమతులు తీసుకొని టెండర్ కు పిలుస్తామని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ, ప్రొద్దుటూరు పట్టణానికి సంబంధించిన రూ.150 కోట్ల సమగ్ర మంచినీటి పైప్‌లైన్ ప్రాజెక్టు గతంలో ఆమోదం పొందినప్పటికీ పనులు ప్రారంభం కాలేదని ఇప్పుడున్న కూటమి ప్రభుత్వ రద్దు చేసిందని గుర్తు చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంఏర్పడిన తర్వాత ఆ నిధులతో పట్టణానికి శాశ్వత పరిష్కారంగా కొత్త సమగ్ర మంచినీటి పైప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి నూతన పైప్ లైన్ అవసఖ్యతను సంభంధిత నివేదికలు ప్రభుత్వానికి పంపించాలని కమిషనర్ ని కోరారని తెలిపారు. పట్టణంలో ప్రజల మంచి నీటి సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు చివరి నూతన పైప్ లైన్ వేసినంత వరకు తమ పోరాటం ఆగదని ఇర్ఫాన్ భాషస్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు ఎంఇ, ఎఇ, కౌన్సిలర్ రిశపాటి లక్ష్మి దేవి, కాంగ్రేస్ పట్టణ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, మైనారిటీ నాయకులు ఖాలందర్, షేక్ మౌలాలి, గౌస్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

## సోలార్ భూములను పరిశీలించిన జెసి



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** సోలార్ ప్రాజెక్ట్ కోసం కేటాయించిన పొలాలను జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీద శుక్రవారం పరిశీలించారు ఆర్డిఓ చంద్రమోహన్‌తో కలిసి పలుగురాళ్లపల్లె పాపిరెడ్డి పల్లె పొలాలను స్వయంగా పరిశీలించి వివరాలు తాసిల్దార్ కార్తీక్ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరము తాసిల్దార్ కార్యాలయంలో ఆ పొలాలకు సంబంధించిన రికార్డులు వాటి పూర్వపరాలను పరిశీలించారు

## బ్రహ్మంగారిమఠంలో ఆర్ఎంపీ ఆసుపత్రి తనిఖీ



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠంలోని పలు ఆర్ఎంపి డాక్టర్లు నిర్వహిస్తున్న ఆసుపత్రులను జిల్లా డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ ఓ డాక్టర్ మల్లేష్‌శుక్రవారంపరిశీలించారు. అట్లూరుమండలంలోఆర్ఎంపీలు నిర్వహిస్తున్నక్లినిక్లపైసూర్య దినపత్రికలో కథనం రావడంతో అట్లూరులోనూ తనిఖీలు ముమ్మరంచేశారు ఇందులో భాగంగానే బ్రహ్మంగారిమఠంలో కూడా తనిఖీలు నిర్వహించారుఅనంతరం క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## కారు ఢీకొని ఒకరు మృతి మరొకరికి గాయాలు

**బ్రహ్మంగారి మఠం మేజర్‌న్యూస్ :** మైదుకూరు నుంచి బద్వేలు వస్తున్న ఇతియోస్ కార్ ఢీకొన్న ప్రమాదంలో స్కూటర్పై ప్రయాణిస్తున్న రేఖలకుంట గ్రామానికి చెందిన సిద్దయ్య మృతిచెందగా ఎల్బీనగర్ కు చెందిన వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు మరణించిన సిద్దయ్యని పోస్టుమార్టం నిమిత్తం బద్వేల్ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై శివప్రసాద్ తెలిపారు

## కాలువలో పడి ఇద్దరు యువకుల మృతి



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** ఒక్క రోజు వ్యవధిలోనే ఇద్దరు యువకులు కాలువలో పడి మరణించారు. ఈనెల 5న జోకుపల్లి వద్ద కాలువలో ఓబులేసు మృతదేహం లభ్యమైనది ఈనెల 6న సతీష్ అనే యువ కుడి మృతదేహం లభ్యమైనది. కేసు నమోదు చేసుకుని పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివప్రసాద్ తెలిపారు.

## అడవి పందుల దాడి

– దెబ్బ తిన్న మొక్కజొన్న పైరు – లబోదిబో మంటున్న రైతులు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** అడవి పందుల దాడితో రైతులు సాగుచేసిన మొక్కజొన్న పైరు ధ్వంసం అయింది. మండలపరిధిలోని పుల్లారెడ్డి పల్లె పంచాయతీలోని ముసల్ రెడ్డి పల్లె గ్రామంలోని పలువురు రైతులు రెండు నెలల క్రితం మొక్కజొన్న పైరు సాగే చేశారు. గత వారం రోజులుగా పలు ధపాలు మొక్కజొన్న పైరు పై అడవి పందులు దాడి చేసి ధ్వంసం చేశాయి. గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి, సింగల్‌రెడ్డి వెంకట లక్షుమ్మ, అవిసె వెంకటేశ్వర్లు తదితరులకు చెందిన సుమారు 10 ఎకరాలకు పైగాపైరు అడవి పందుల దాడిలో ధ్వంసమైంది. దీంతో రైతులకు రూ: 5 లక్షల రూపాయలకు పైగా నష్టం వాటిల్లింది. పైర్లు దెబ్బతిన్న రైతులు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి అడవి పందులదాడితోతీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమకు తగిన పరిహారం అందించాలని వారు కోరుతున్నారు..

# మీకు పుణ్యం ఉంటుంది పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్చండి

▪ అంగన్వాడి కేంద్రంలో పిల్లల సంఖ్య పెంచాలి ▪ రేషన్ పంపిణీలో అవక తవకులకు పాల్పడితే కఠిన చర్యలు



**పులివెందుల మేజర్ న్యూస్:** అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాలతో పాటు పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు కావలసిన పౌష్టికారాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సక్రమంగా సరఫరా చేస్తున్నాయని ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం పులివెందుల పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాల్లో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తల్లులు మీకు పుణ్యం ఉంటాది తప్పనిసరిగా మీ పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలు కూడా పిల్లలు లేని చోట కాకుండా అవసరమైన చోట కేంద్రాలుఏర్పాటు చేయాలన్నారు. కనీసం అంగన్వాడి కేంద్రాలలో 15 మంది పిల్లలు లేకుంటే వాటిని తీసేయాలన్నారు. పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్ చౌడమ్మ వీధి వెనుక సమీపంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు కేంద్రాల్లో రికార్డులు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. సంఖ్య చాలా తక్కువ ఉందని పిల్లల సంఖ్య పెంచకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ప్రజలకు మంచి జరిగే విధంగా అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు సూపర్వైజర్లు కూడా అంగన్వాడి కేంద్రాలలో పిల్లల సంఖ్య పెంచే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు ఎస్సీ ఎస్టీ బీసీకాలనీలోపిల్లలేని చోట అంగన్వాడి కేంద్రాలను మిర్జ్ చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు సరఫరాచేసేగుడ్డుకూడా చాలా చిన్నగా ఉన్నాయని పెద్ద సైజు సరఫరా చేయాలని సంబంధిత కాంట్రాక్టు సూచించారు. అలాగే బ్రాహ్మణపల్లి రోడ్డు లోని శేషారెడ్డి బిల్డింగ్ సమీపంలో ఉన్న రేషన్ దుకాణాన్ని సరఫరా చేసి తూకాలలో అవక తవకలు జరిగితే చర్యలు తీసుకుంటామన్నారు ముఖ్యంగా తుకాలేసే మిషన్ కు సంబంధించి అన్ని పరికరాలు సక్రమంగా ఉండాలన్నారు. రేషన్ కార్డుదారులకు బియ్యం సక్రమంగా పంపిణీ చేయడం లేదని ఆరోపణలు వస్తున్నాయి ఇంకో సారి ఇలాంటి ఆరోపణలు జరగకుండా చూడాలన్నారు. అలాగే వసతి గృహాల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు గురుకుల పాఠశాలలో కూడా భోజనం సక్రమంగా ఇవ్వడం లేదని ఆరోపణలు ఉన్నాయని వాటిని కూడా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరఫరా చేసే రేషన్ బియ్యంతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు అంగన్వాడి కేంద్రాలు వసతి గృహాలు గురుకుల పాఠశాలలో సక్రమంగా అమలయ్యే విధంగా రెవెన్యూ అధికారులు ఐసిడిఎస్ అధికారులు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ శోభారాణి సూపర్వైజర్లు ఇన్ఫోర్స్మెంట్ సుధీర్ గోడౌన్ ఇంచార్జ్ నాగరాజ్ అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు



# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**ఖాజీపేట మేజర్న్యూస్ :** ఖాజీపేట మండలం పరిధిలోని మోడల్ స్కూల్ పక్కన నందిపాడు కాలనీ సమీపంలో శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు పేరారెడ్డి కొట్టాలకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర సెక్రటరీగా షకీలా బేగం



**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణానికిచెందిన షకీలాబేగం ను బిజెపి అధిష్టానం మైనారిటీ మోర్చా రాష్ట్ర సెక్రటరీగా నిర్ణయించింది. తనను బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర సెక్రెటరీగా ఎంపిక చేసినందుకు మంత్రి సత్య కుమార్,రాష్ట్ర అధ్యక్షులు పీవన్ మాధవ్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి,మైనారిటీమోర్చారాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ బాషా లకు షకీలా బేగం ధన్యవాదాలు తెలిపారు. తమ నియామకం ద్వారా మైనారిటీ వర్గాలకు బిజెపిలో ప్రాధాన్యత కల్పించడం హర్షించదగ్గ విషయం అని ఆమె సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# ప్రజల భద్రతే లక్ష్యంగా రోడ్డు సేఫ్టీపై పోలీసుల అవగాహన

▪ ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరాలి ▪ కుటుంబాల భద్రత కోసమే పోలీసుల ప్రయత్నం ▪ కమలాపురం సీఐ దస్తగిరి..

**కమలాపురం మేజర్న్యూస్ :** జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, కమలాపురం టౌన్లోని క్రాస్ రోడ్ వద్ద మహిళల భద్రత, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు మరియు ఆస్తి నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి నిర్వహించారు, కమలాపురం క్రాస్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, వాహనదారులు, పాదచారులు, విద్యార్థులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా సీఐ దస్తగిరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఒక కుటుంబం ఉంటుంది, బయటకు వచ్చిన ప్రతి వ్యక్తి సురక్షితంగా, చక్కగా తన ఇంటికి చేరాలని



అక్కడ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తూ ఉంటారని, చిన్న నిర్లక్ష్యం, ఒక్క తప్పు నిర్ణయం ఒక కుటుంబాన్ని జీవితాంతం బాధలో ముంచుతుంది, అందుకే ప్రతి ఒక్కరూ రోడ్డు మీద ఉన్నప్పుడు తమ జీవితం విలువైనదని గుర్తుంచుకోవాలని హృదయానికి తాకేలా వివరించారు, హెల్మెట్, సీట్బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి, మద్యం సేవించి వాహనం నడపరాదని జాగ్రత్తలు కచ్చితంగా పాటించాలని సూచించారు, అతివేగమే ప్రమాదాలకు ప్రధాన కారణమని, జీబ్రా క్రాసింగ్ వద్ద పాదచారులకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు, మొబైల్ ఫోన్ వాడుతూ వాహనం నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు, అలాగే మహిళల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాల నుంచిఅప్రమత్తంగాఉండేవిధానాలు, దొంగతనాలు వంటి ఆస్తి నేరాలను నివారించుకునే మార్గాలపై ప్రజలకుఅవగాహనకల్పించారు, ప్రజలు పోలీసులకు సహకరించి చట్టాలను పాటిస్తే సమాజంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు, ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ పెద్దమ్మతల్లి 27వ వార్షికోత్సవ నవరాత్రి ఉత్సవాలు



**మైదుకూరు మేజర్న్యూస్ :** మైదుకూరు ఐడిబొడ్డున వెలిసినటువంటి గ్రామ దేవత శ్రీ పెద్దమ్మతల్లి 27వ వార్షికోత్సవం సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు చివరి రోజు పెద్దమ్మ తల్లిగా సింహవాహనం పై లోకాలను పాలించే జగన్మాత ఆదిపరాశక్తి మైదుకూరు ప్రజల పిలిచే పలికే బంగారు తల్లి భక్తులకు దర్శనం ఇచ్చింది. భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం మైదుకూరు నలుమూల ప్రజలు పాల్గొన్నారు తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి సేవలోకృపాపాత్రలుఅయ్యారు. పెద్దమ్మ తల్లి అంటే 'అత్యున్నతమైన తల్లి' (తల్లుల తల్లి) అని అర్థం. ముఖ్యంగా రాయలసీమప్రాంతాలలోఈగ్రామదేవతఆరాధనఎక్కువగాఉంటుంది. గర్భాలయంలో, అమ్మవారు చతుర్భుజాలతో నాలుగు చేతులు), శంఖం, త్రిశూలం, ఖడ్గం, కుంకుమ భరిణి రించి, అత్యంత శక్తివంతంగా దర్శనమిస్తారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా గుట్టురట్టు

▪ 10.62 లక్షల విలువైన సొత్తు స్వాధీనం ▪ నలుగురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్ ▪ వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



**రాయచోటి,మేజర్ న్యూస్;** అన్నమయ్య జిల్లాలో ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, నేరాలకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి హెచ్చరించారు. రామాపురం మరియు రాయచోటి పోలీసులు సమన్వయంతో పనిచేసి, రెండు వేర్వేరు ఆపరేషన్లలో అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను అరెస్ట్ చేసినట్లు రాయచోటి పోలీసు కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు.

రామాపురం ఆపరేషన్ చైన్ స్నాచింగ్ బైక్ చోరీలు...రామాపురం పరిధిలో వరుస చోరీలకు పాల్పడుతున్న దర్శినాల ఏడుకొండలు, పందిటి ఉదయ్ కుమార్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిపై బి.ఎన్.ఎస్ సెక్షన్ 304 (చైన్ స్నాచింగ్), 303(2) (దొంగతనం) కింద కేసులు ( 116/2025, 05/2026, 15/2026, 16/2026) నమోదు చేశారు. వీరి వద్ద నుండి 62 గ్రాముల బంగారం మరియు రెండు మోటార్ సైకిళ్లను (మొత్తం విలువ: రూ. 10,62,320/-) స్వాధీనం చేసుకున్నారు.

రాయచోటి ఆపరేషన్ (మహిళా దొంగల ముఠా)...రాయచోటి బస్ స్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులను మోసగించి సొత్తు దోచుకుంటున్న జోగిరి వెంకట లక్ష్మి, జోగిరి అంజనమ్మలను అరెస్ట్ చేశారు. వీరిపై బి.ఎన్.ఎస్ సెక్షన్ 303(2) కింద కేసు (క్రైమ్. 49/2026) నమోదు చేసి, వారి నుండి లాంగ్ చైన్, చోకర్, కమ్మలు మరియు నక్లెస్లను రికవరీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బంగారు ఆభరణాల విషయంలో ప్రజలు స్వయం రక్షణ పాటించాలని సూచించారు.బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో విలువైన ఆభరణాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.ప్రతీ వ్యాపార సంస్థ, ఇళ్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరస్థులను త్వరగా పట్టుకోవచ్చు.మీ వీధిలో లేదా పరిసరాల్లో కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 112కు సమాచారం ఇవ్వాలన్నారు. నేరస్తులను చాకచక్యంగా పట్టుకున్న అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందిస్తూ నగదు బహుమతులుఅందజేశారు.రాయచోటి డిఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్,లక్కిరెడ్డిపల్లి సీఐ హెచ్. కృష్ణమరాజు నాయక్. రాయచోటి ఇన్స్పెక్టర్ బి.వి. చలపతి, రామాపురం ఎస్ఐ కె.బి. శివకుమార్, రాయచోటి ఎస్ఐ విష్ణు వర్ధన్. పీసీలు అబ్దుల్ కలాం, శ్రీనివాసులు, రవీంద్ర రాజు, నవీన్ కుమార్ మరియు సిసిఎస్ సిబ్బంది బర్కత్, మహేంద్ర, హోంగార్డులు గంగిరెడ్డి, తాహర్ బాషాలకు నగదు రివార్డ్ ఇచ్చి ప్రోత్సహించారు.



# ఫాక్స్కాన్లో విశ్వం ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు

**కురబలకోట,మేజర్న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల మదనపల్లె నుంచి 9 మంది విద్యార్థులు ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఫాక్స్కాన్ కంపెనీలో ఉద్యోగాలకు శుక్రవారం ఎంపికయ్యారు.ఎంబీఏ విభాగం నుండి పి.మంజుల, పి.శివాని, ఎన్.స్నేహ, వి.లావణ్య, ఎస్.శైలజ, పి.మౌనిక,పి.శిరీష,షేక్ సబిహ,ఈసీఈ బి.పూజిత సిఎస్సి ఎంపికయ్యారు .బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఫాక్స్కాన్ కంపెనీలో వీరికి ప్రాసెస్ అసోసియేట్/ఆపరేటర్ హోదాలో ఆకర్షణీయమైన వేతన ప్యాకేజీతో ఉద్యోగ అవకాశాలు లభించాయి.ఈ ఎంపిక విశ్వం ఇంజనీరింగ్ కళాశాల అందిస్తున్న నాణ్యమైన సాంకేతిక విద్య,శిక్షణ కార్యక్రమాలు మరియు ప్లేస్మెంట్ సెల్ కృషికి నిదర్శనంగా నిలుస్తోంది.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్, సంబంధిత విభాగాధిపతులు మరియు అధ్యాపకులు ఎంపికైన విద్యార్థులను అభినందించి,వారి భవిష్యత్ వృత్తి జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు నిరంతరం మంచి కంపెనీలకు ఎంపికవుతుండటం ద్వారా విశ్వం ఇంజనీరింగ్ కళాశాల పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యాలతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నదని కళాశాల యాజమాన్యం పేర్కొంది.



## భాస్కర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతిభా పురస్కారాల వేడుక



**రామాపురం, మేజర్‌న్యూస్;** స్థానిక రాయచోటి-కడప రహదారిలో ఉన్న భాస్కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో నేడు విద్యార్థుల ప్రతిభా పురస్కారాల మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. విశ్వవిద్యాలయ స్థాయి సెమిస్టర్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ద్వితీయ మరియు తృతీయ సంవత్సర బి.టెక్ విద్యార్థులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది.కళాశాల యాజమాన్య ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమంలో, టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు మెమెంటోలు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగాయాజమాన్యంమాట్లాడుతూ, విద్యార్థుల కఠోర శ్రమ క్రమశిక్షణే ఈ విజయానికి కారణమని, భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాలలోని అధ్యాపక బృందంతో పాటువిద్యార్థులందరూపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించడం ద్వారా, ఇతర విద్యార్థులలో కూడా పోటీ తత్వం పెరుగుతుందని, ఇది రాబోయే విశ్వవిద్యాలయ పరీక్షల్లో అందరూ మెరుగైన ప్రదర్శన చేయడానికి ఒక బలమైన స్ఫూర్తిని ఇస్తుందని కళాశాల వర్గాలు అభిప్రాయపడ్డాయి.ఈ వేడుకతో కళాశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. తమ పిల్లల విజయం పట్ల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన టిడిపి వర్క్‌షాప్

– హాజరైన పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జె.వెంకటేష్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలోశుక్రవారం రాష్ట్రంలోని బలహీన వార్డులు మరియు బూత్‌లకు సంబంధించి వర్క్‌షాప్ నిర్వహించారు.రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబుతో పాటు రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,సీనియర్ నాయకులు ఆర్.జె.వెంకటేష్,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి రాటకొండ మధుబాబు,జిల్లా ఉపాధ్యక్షులు వంటికొండ వెంకటేష్ మరియు రాజంపేట పార్లమెంట్ పరిధిలోని 77 మంది క్రియాశీలక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే ఈ వర్క్‌షాప్ లక్ష్యమన్నారు.మంత్రి నారా లోకేష్‌బాబు అమూల్యమైనసలహాలుఅందించారన్నారు.వర్క్‌షాప్ ద్వారా నేర్చుకున్నఅనుభవాలతోపార్టీపటిష్టతకుఅందరూకృషిచేయాలని పిలుపునిచ్చారు.

## విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులుకు ఘన సన్మానం



**కలకడ మేజర్ న్యూస్:** పుంగునూరు పట్టణం లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికకాబడిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీల రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు విచ్చేయడంతో ఘన స్వాగతం పలికారు . అనంతరం పాలకుంట శ్రీనివాసులు పుంగనూరు మండల ఎస్సీ ఎస్టీ మానిటరి విజిలెన్స్ కమిటీ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు దళిత సంఘ నాయకులతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత పుంగనూరు తహసిల్దార్ గారి కార్యాలయంలో మండల తహసిల్దార్ మరియు ఎంపీడీవో, ప్రభుత్వ అధికారులతో భేటీ అయి ఎస్సీ, ఎస్టీ ప్రజల నుంచి వారి సమస్యలను వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులకు ఎస్సీ ,ఎస్టీ సమస్యల పట్ల ప్రత్యేక చొరచూపి సమస్యలు పరిష్కరించాలని అధికారులకుసూచించారు. అనంతరం పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసు మేరకు ప్రతినెల మండల స్థాయి అధికారులతో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అదేవిధంగా ప్రతి నెల చివరివారంలో ఎస్సి, ఎస్టీ గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి అట్రాసిటీ నివారణ కొరకు అధికారులు పనిచేయాలని కోరారు. అదేవిధంగా మండలంలో స్మశాన వాటికలుకుదారి సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కావున మండల తహసిల్దార్ ప్రత్యేకచొరవతీసుకొని సమస్యకు పరిష్కార మార్గం చూపాలని కోరారు తహసిల్దార్ని కోరారు. మరియు ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సమావేశాలకు మరియు పౌర హక్కుల దినోత్సవం సివిల్ రైట్స్ డే సమావేశాలకు మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరైనందుకు తహసిల్దార్ చొరవ తీసుకోవాలని , సమావేశాలకు రాని అధికారులకు మెమో జారీ చేయాలని తహసిల్దార్ కి ఆదేశించారు అటువంటి అధికారుల పైన కలెక్టర్ కూడా ఫిర్యాదు చేస్తామని వీరు తెలిపారు . ప్రజా సంఘ నాయకులు మండలంలో పరిష్కారం గాని సమస్యలను తను దృష్టికి తెస్తే జిల్లాస్థాయి అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు దళిత సంఘ నాయకులు మరియు ఎస్సీ ఎస్టీ మానిటరీ అండ్ విజిలెన్స్ కమిటీ పుంగనూరు సభ్యులు పాల్గొనడం జరిగింది.

## లైంగికంగా వేధించిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

– డీఈఓకి వినతిపత్రం అందజేసిన ఏబివిపి నాయకులు




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** విద్యార్థినులను లైంగికంగా వేధిస్తూ, అసభ్యంగా ప్రవర్తిస్తూ వారిని శారీరిక వేధింపులకు గురిచేస్తున్న గుర్రంకొండ మండలం,తరిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు షేక్ జాకీర్ బాషాపై విచారణ జరిపి,సస్పెండ్ చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యంకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ అన్నమయ్య జిల్లా కన్వీనర్ సాయిహితేష్ మాట్లాడుతూ పాఠశాలకు వచ్చే మైనర్ అమ్మాయిల పట్ల సదరు ఉపాధ్యాయుడు చాలా రోజుల నుండి అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని,ఈ విషయం ఎవరికి చెప్పకూడదని బెదిరిస్తున్నారని,ఈ విషయం బయటకు రాకుండా కొంతమంది ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.జాకీర్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్,భాగ్ కన్వీనర్ సాయిప్రకాష్ రెడ్డి,నగర ఉపాధ్యక్షులు నవీన్,సంయుక్త కార్యదర్శులు హేమంత్,వెంకటరమణ,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో అమానవీయ ఘటనలు

– అధికారుల నిర్లక్ష్యంపై బహుజన యువసేన ఆగ్రహం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సహాయకుల పట్ల సిబ్బంది ప్రవర్తిస్తున్న తీరు అత్యంత అమానవీయంగా ఉందని,దీనిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దురదృష్టకరమని బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ కుమార్‌మండిపడ్డారు.శుక్రవారంఆయన అన్నమయ్య జిల్లా డీఎం అండ్ హెచ్‌ఓకి ఈ మేరకు ఫిర్యాదుఅందజేశారు.ఈసందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రిలో విధులు నిర్వహించే హెడ్ నర్సులు,ఇతర సిబ్బంది అర్ధరాత్రి 11 గంటల సమయంలో మానవత్వం మరిచిపోయి ప్రవర్తిస్తున్నారని విమర్శించారు.చలి తీవ్రతను కూడా లెక్కచేయకుండా మహిళలు,వృద్ధులు అని చూడకుండా రోగుల సహాయకులను బలవంతంగా వార్డుల నుండి బయటకు గెంటివేయడం దారుణమన్నారు.గత నెలలో ఒక మహిళ చలికి తట్టుకోలేక ఆసుపత్రి బయటే ప్రాణాలు విడిచిన ఘటన మరువకముందే,సిబ్బంది తీరులో మార్పు రాకపోవడంఅధికారుల వైఫల్యానికి నిదర్శనమన్నారు.దూర ప్రాంతాల నుండి వచ్చే పేద ప్రజల కోసం కనీసం వెయిటింగ్ హాల్స్ ఏర్పాటు చేయకుండా,వారిని ఆరుబయట చలిలో ఉంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.పలు దినపత్రికలో కథనాలు వచ్చినా,పదేపదే ఫిర్యాదులు చేసినా బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారులు ఎందుకు వెను కాడుతున్నారో సమాధానం చెప్పాలన్నారు.పేద ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న సిబ్బందిని వెనకేసుకొస్తున్న ఉన్నతాధికారుల తీరుపై మాకు అనుమానాలు కలుగుతున్నాయని ఇప్పటికైనా డీఎం అండ్‌హెచ్‌ఓవారు వెంటనే స్పందించి,క్షేత్రస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో బాధితులకు న్యాయం జరిగే వరకు ఆసుపత్రిలో వసతులు మెరుగుపడే వరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడానికి వెనుకాడబోమని పునీత్ కుమార్ హెచ్చరించారు

## మార్చి 14వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయండి

11 అదనపు జిల్లా జడ్జి ఏ మహేష్

పీలేరు మేజర్ న్యూస్ : 11 అదనపు జిల్లా కోర్టు హాలు నందు శుక్రవారం న్యాయవాదులతో సమావేశానికి ముఖ్యఅతిథిగా 11 అదనపు జిల్లా జడ్జి శ్రీ ఏ మహేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 14వతేదీనజరిగే జాతీయలోక్ ఆధాలతోను ఖచ్చిదారులు పోలీసు అధికారులు ఇన్సూరెన్స్ అధికారులు ముఖ్యంగా న్యాయవాదులు తమ వంతు సహకరించాలని న్యాయవాదులకి తెలియజేశారు. సంవత్సరాలు తరబడి పెండింగ్లో ఉన్న కేసులను తమ దృష్టిలో పెట్టాలని అలాగే మోటరు వాహన కేసులు, క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదాల కేసులు, మొదలైన కేసులను రాజుచేసుకోవచ్చని ఇద్దరుకలిస్తే రాజమార్గమని, తారతమ్యాలకు వెళ్లి కేసులు పెట్టుకోవడం వల్ల కుటుంబ సమస్యలు ఎక్కువ అవుతాయని అలాంటిది పరిష్కారం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే రవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జియావుద్దీన్ షేక్ మరియు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బీసీ పురుషోత్తం రెడ్డి జనరల్ సెక్రెటరీ ఆర్ చంద్రశేఖర్ సీనియర్‌న్యాయవాదులు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

– ఫ్రైడే డ్రైడే కార్యక్రమం



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లోని చల్లబసాయిపల్లె సచివాలయం లోని మనేరాంపల్లె గ్రామం నందు ఫ్రైడే డ్రైడే లో భాగంగా వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వేమరియు లార్వాసర్వే చేయడమైనది.ఈసందర్భంగాగ్రామ ప్రజలను విచారిస్తూ లార్వా వున్న ప్రదేశాలను గుర్తించి అబేట్ ద్రావణాన్నిపిచికారిచేయడమైనది. ఈ సందర్భంగా ఆరోగ్య సహాయదికారి జనార్ధన్ రావు మాట్లాడుతూ దోమలు వృద్ధిచెందకుండా వారానికి ఒకసారి ఇంటిలోని నీరునిల్వఉన్నతొట్లు, బానలు, కుండలు, ట్యాంకులు, కూలర్లు,ఫ్రిజ్ ట్రేలు వాటిలోని నీటిని తొలగించి అరబెట్టడం. ఇంటిలో మరియు ఇంటి బయటసక్రమమైన మురికినీరుకాలువల వ్యవస్థను ఏర్పరచుకోవడం.తాగునీటికుళాయిల మరమత్తులను వెంటనే చేసుకోవడం వలన మరియు పశువులకు ఉంచు నీటి నిల్వలను కూడా శుభ్రంగా ఉంచుకోవడం వలన దోమలు వృద్ధిచెందకుండా ఉండును.కావున అంటువ్యాదులైన డెంగ్యూ మలేరియా చికున్ గున్యా, మరియు కలుషిత నీటి ద్వారా వచ్చే టైఫాయిడ్, డయేరియా, కామెర్ల వ్యాధులుప్రభలకుండాఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అలాగే స్క్రబ్ టైఫస్ అనేది కీటకాల ద్వారా వ్యాపించే ప్రమాదకరమైన వ్యాధని ఇది ముఖ్యంగా పచ్చిక, పొదలు, పొలాలు, చెత్త ఉన్న ప్రాంతాల్లో ఉండే సూక్ష్మ కీటకాల (చిగ్గర్ మైట్) కాట్ల ద్వారా మనుషులకు సోకుతుందని. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచడం ద్వారా కీటకాల వల్ల వచ్చే వ్యాధులను నివారించవచ్చని చెత్త నిల్వలు, పొదలు, నీరు నిలిచే ప్రాంతాలు తొలగిస్తే కీటకాల పెరుగుదల తగ్గుతుందని, వ్యాధుల విషయంలో ఏమాత్రం అశ్రద్ధవహిస్తేప్రాణాలుమీదికివస్తుందని సకాలంలో చికిత్స తీసుకుంటే పూర్తిగా నియంత్రించ వచ్చని ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌మ్ చెన్నకృష్ణమ్మ, ఆశా కార్యకర్త మునిగౌరి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్ పర్యటనలకు జనం వచ్చినా కేసులు పెట్టడమేనా

- చలో పోతిరెడ్డిపాడు రోజే నీరు-ప్రగతి-జలహారతి అంటూ హంగామా చేస్తారా
- కూటమి నేతలంతా కూడాబలుక్కుని పవిత్ర లడ్డుపై విషం కక్కుతారా
- కూటమి నేతలు రాబోవు రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు
- విరుచుకుపడ్డ వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యశీ వెంకట సుబ్బారెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** వైయస్సార్ సిపిఅధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలకు జనంనీరాజనంపలికినా,అధిక సంఖ్యలో తరలివచ్చినా, జనం అడుగడుగుగా ఎదురు వచ్చి జగన్ కు మద్దతునివ్వడంతో పర్యటనలు ఆలస్యమైతే విషం చిమ్మడం, కేసులు నమోదు చేయడం కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టమైందని ఇది కూటమి ప్రభుత్వ నీచ రాజకీయానికి పరాకాష్ట అని వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం, బద్వేలు నియోజ కవర్గాల పరిశీలకుడు రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం దువ్వూరు మండలం, గుడిపాడు లోని వైయస్సార్ సిపి మండల నేత, మాజీ సర్పంచ్ తుమ్మల వెంకట కొండారెడ్డి స్వగృహంలో రెడ్యశీ విలేకరులతో మాట్లాడుతూ అంబటి రాంబాబును పరామర్శించే నేపథ్యంలో వైయస్ జగన్ 25 కి.మీ దూరానికి ఆరేడు గంటల ప్రయాణం చేస్తున్నారని ఇవి పర్యటనలా, దండయాత్రలా, అంటూ హోం మంత్రి అనిత మాట్లాడడం జగన్ కు జననీరాజనాన్ని తట్టుకోలేకనే అని ఆయన నిశితంగా విమర్శించాడు. జగన్ పర్యటనల్లో వేలాదిగా తరలివచ్చిన జనం అడుగడుగునా అడ్డుపడుతూ నీరాజనం పలుకుతుంటే పర్యటనలు ఆలస్యంకావా? అని సూటిగా ప్రశ్నించారు. శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు కుమారుడి వివాహానికి వెళ్లడంపై కూడా'జగన్ మార్క్ బలప్రదర్శన'అంటూ విషం కక్కడం జగన్ కు వచ్చిన జనాన్ని తట్టుకోలేకనే అని ఆయన ఎద్దేవా చేశారు. జగన్ పర్యటనలో వైయస్సార్ సిపి నేతలు నిబంధనలు ఉల్లంఘించారంటూ తాడేపల్లి, పేద కాకాని, నగరపాలెం, నల్లపాడు, పట్టాభిపురం, పోలీస్ స్టేషన్లలో ర్యాలీలో పాల్గొన్న వైయస్సార్ సిపి నేతలపై కేసులు పెట్టడం ప్రధాన ప్రతిపక్ష నేత వైయస్ జగన్ పర్యటనలకు జనం రాకుండా భయభ్రాంతులు చేసేందుకేనని... ఇలాంటి పగటి కలలు నెరవేరవని ఆయన తేల్చిచెప్పారు. జోగి రమేష్ ను పరామర్శించేందుకు శుక్రవారం జగన్ వెళ్తుంటే వైయస్సార్ సిపి అగ్ర నేతలందరికీ పోలీసులు నోటీసులు ఇవ్వడం జగన్ అంటే భయంతోనేనని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సీఎం ఎనమల రేవంత్ రెడ్డి తన అభ్యర్థనలోఆంధ్రప్రదేశ్‌సీఎంనారా చంద్రబాబు నాయుడు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆపారని అసెంబ్లీ సాక్షిగా చెప్పి, వెన్నుపోటు పొడవడంపై వైయస్సార్ సిపి గురువారం చలో పోతిరెడ్డిపాడుకు పిలుపునిచ్చి, బహిరంగ సభ ఏర్పాటు చేస్తే... అదే రోజు రాజధాని అమరావతిలోనిపెరేడ్‌గ్రౌండ్‌మైదానంలో నీరు-ప్రగతి-జలహారతి అంటూ సాగునీటి సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి, హంగామా చేస్తారా,చలో పోతిరెడ్డిపాడు పై గ్లోబెల్స్ ప్రచారం చేయడమేనని దీంతో రాయలసీమ ఎత్తిపోతలపై ఎంత భయపడుతున్నారో స్పష్టమౌతోందని ఆయన ధ్వజమెత్తారు. సాగునీటి సంఘాలతో సమావేశం అంటూ చంద్రబాబు సర్కార్ కోట్లాది రూపాయలు అడ్వర్టైజ్ మెంట్లను ఎల్లో పేపర్ల కిచ్చి షోకు చేసుకుంటు న్నారని ఆయన మండిపడ్డారు. ఆ సభలో రాయలసీమ ఎత్తిపోతల ఆగింది జగన్ హయాంలో అంటూ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గ్లోబల్స్ కు మంచి విషం కక్కారని కానీ రాయలసీమ ఎత్తిపోతల పథకాల్ని ఎప్పుడూ మొదలు పెడతారో, చెప్పకపోవడం రాయలసీమ రైతాంగాన్ని ముంచడమేనని ఆయన నిశితంగా విమర్శించారు. పవిత్రమైన తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు, చేపనూనె కలవనే లేదని, దీంట్లో వైయస్సార్‌సిపిఏ ఒక్క నేత ప్రమేయమే లేదని సుప్రీంకోర్టు ఆధ్వర్యంలోని సీట్ తన చార్జ్ షీట్లో స్పష్టంగా చెప్పిన కూటమినేతలుచంద్రబాబు,పవన్, పీవీఎన్ మాధవ్,లోకేష్ తదితరులు గురువారం ఒక్కచోట ప్రత్యేకంగా సమావేశమై జగన్ పై విమర్శించడం, మహా కుట్రకు తెరవేయడం సిగ్గుచేటని ఆయన విశదీకరించారు. ఇది మహాపాపమని, పవిత్రమైన లడ్డుపై, కలయుగ దైవం శ్రీ వెంకటేశ్వరుని పై నీచానికి వడిగట్టడమేనని వీరికి శ్రీ వెంకటేశ్వర స్వామి సరైన సమయంలో సరైన శిక్ష విధిస్తారని, పవిత్రమైన లడ్డు విషయంలో కూటమి నేతలు చేసిన దుర్మార్గాలన్నీ బయటపడడంతో వీటిని అడ్డగోలుగా సమర్ధించుకోవడమే కాక,బూతులతోఎదురుదాడికి దిగడంతో రాబోవు రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రెడ్యశీ తీవ్రంగా హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో వైయస్సార్ సిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు దువ్వూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు తుమ్మల మస్తాన్ రెడ్డి, వైయస్సార్‌సిపిజిల్లాకార్యదర్శిముత్తూరు. వెంకటసుబ్బయ్య, వైయస్సార్ సిపి ఖాజీపేట మండల యువజన విభాగం అధ్యక్షుడు ముత్తూరు రమణ, వైయస్సార్ సిపి జిల్లా బి.సి సెల్ కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్, వైయస్సార్ సిపి నేతలు నంద్యాల ప్రతాప్ రెడ్డి, ఇచ్చు కత్తుల గౌస్ భాష, గంగిరెడ్డి చరణ్ రెడ్డిలు పాల్గొన్నారు.

# వ్యాయామాలలో వా'కింగ్'

### రోజూ నడవడం వల్ల ఎన్నో లాభాలు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** నడక అనేది ఒక సహజ చర్య. ఎలాంటి ఖర్చు లేని వ్యాయామం. ఎక్కడైనా, ఏ సమయంలోనైనా ఈ వ్యాయామం చేయవచ్చు.నడకఅనేది ఒక ఏరోబిక్ చర్య. శరీరం దిగువ భాగంలోని అనేక కండరాలు ఇందులో భాగం అవుతాయి. నడక వల్ల కలిగే ప్రయోజనాలు చాలా ఎక్కువ. నష్టాలు చాలా తక్కువ. సాధారణం కంటే ఎక్కువ వేగంగా, ఎక్కువ దూరం నడవడం వల్ల ఇంకా ఎక్కువ ప్రయోజనాలను పొందవచ్చు. వాకింగ్ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు : 1. గుండెకు మంచిది: నడక వల్ల గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ముప్పు తగ్గుతుంది. రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. వేగంగా నడవడం వల్ల గుండెకు, శ్వాస వ్యవస్థకు ప్రయోజనం కలుగుతుంది. ఆంగ్జయిటీ లేదా డిప్రెషన్‌తో బాధపడేవారికి నడక మరింత మంచిది. 2. ఎముకలు బలపడతాయి: నడవడం వల్ల శరీరంలోని ఎముకలు పటిష్టంగా మారతాయి. ఎముకలు పెళుసుగా మారడాన్ని నడకతో నివారించవచ్చు. 3. కండరాలు పటిష్టం అవుతాయి: రోజూ నడిస్తే శరీరంలోని కండరాలు బలంగా మారతాయి. నడక శరీరాన్ని సమతుల్యంగా ఉంచుతుంది. శరీరానికి సరైన ఆకృతిని అందిస్తుంది. కండరాలను ఆరోగ్యంగా మార్చుతుంది. 4. కేలరీలు తగ్గుతాయి: బరువు తగ్గించుకోవడానికి నడక ఒక మంచి మార్గం. నడక వల్ల శక్తి ఖర్చు అవుతుంది. ఫలితంగా బరువు తగ్గవచ్చు. ఉదయం పూట వాకింగ్ చేస్తే, ఆకలిని కూడా అదుపులో ఉంచుకోవచ్చు. 5. ఇన్సులిన్ నియంత్రణ: నడక వల్ల శరీరంలో చక్కెర స్థాయిలో అదుపులో ఉంటాయని అనేక అధ్యయనాల్లో తేలింది. నడక వల్ల కొవ్వు పేరుకోదు. గుండె జబ్బులు, డయాబెటిస్, కాలేయ వ్యాధులకు కొవ్వు పేరుకుపోవడమే కారణం. ఇన్సులిన్‌కు శరీరం స్పందించే తీరును కూడా నడక మెరుగుపరుస్తుంది. 6. ఆయుష్షును పెంచుతుంది: నడక, ఆయుష్షును పెంచుతుంది. నడక వల్ల 16-20 సంవత్సరాలు అదనంగా జీవించవచ్చు. ఎంత ఎక్కువగా నడిస్తే, మరణాన్ని అంత దూరంగా తరిమేయవచ్చు. 7. మానసిక ఒత్తిడి మాయం:నడక కేవలం శరీర దారుఢ్యాన్ని పెంచడమే కాకుండా మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరుస్తుంది. డిప్రెషన్ విషయంలోనడకఅనేది ఒక యాంటీ డిప్రెసెంట్‌గా పని చేస్తుంది. రోజూ వాకింగ్ చేయడం వల్ల క్రమశిక్షణ అలవడుతుంది. మానసిక స్థితి కూడా బాగుంటుంది. 8. విటమిన్'డి'ని మెరుగుపరుస్తుంది: బహిరంగ ప్రదేశాల్లో నడవడం వల్ల శరీరంలో విటమిన్ 'డి' స్థాయిలు పెరుగుతాయి. శరీరానికి సూర్యరశ్మి తగలడం వల్ల శరీరంలో విటమిన్ డి ఉత్పత్తి అవుతుంది. 9. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది: ఆనకట్ట పక్కన నడవడం వల్ల ఐజీఏ అనే యాంటీబాడీలు మెరుగవుతాయి. ఈ యాంటీబాడీల వల్ల నోటి ఆరోగ్యం బాగుంటుంది. లాలాజలం ఉత్పత్తిలో ఇవి ఉపయోగపడతాయి. ముక్కు, అన్నవాహిక ఆరోగ్యాన్ని కూడా ఇవి మెరుగుపరుస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచడంతో పాటు ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తుంది. 10. పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: చురుకైన నడక వల్ల కలిగే మరో ప్రయోజనం ఏంటంటే, ఇది పేగుల్లోని బ్యాక్టీరియాపై ప్రభావం చూపుతుంది. నడక వల్ల జీర్ణశక్తి, రోగ నిరోధక శక్తి పెరుగుతాయి.

నడకకుప్రత్యేకపరికరాలు అవసరమా? నడిచేందుకుసౌకర్యవంతమైన బూట్లు ఉంటే సరిపోతుంది. అలాగే శరీరానికి సౌకర్యంగా ఉండే దుస్తులు కూడాధరించాలి. ఒకవేళట్రెక్కింగ్‌కు వెళ్లాలనుకుంటే సరైన బూట్లు, దుస్తులు తప్పనిసరి. మంచి బూట్లు ధరించడం వల్ల నడుముపై ఒత్తిడి తగ్గుతుంది. మోకాళ్లు, చీలమండపై కూడా ఒత్తిడిని తగ్గించవచ్చు.

ఎలా నడవాలి?తొలుత నెమ్మదిగా నడకను మొదలుపెట్టి క్రమక్రమంగా వేగాన్ని పెంచాలి. గంటకు 6.4 కి.మీ వేగంతో రోజూ 30 నిమిషాల పాటు నడవడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఏదైనా వాకింగ్ గ్రూపులో చేరితే రోజూ నడవాలనే ఉత్సాహం కూడా వస్తుంది.

ఏ సమయంలో నడవాలి?ఒక్కసారి మీరు నడవాలని నిర్ణయించుకున్న తర్వాత అది మీ జీవితంలో భాగంగా మారుతుంది. ఇటీవలి కొన్ని పరిశోధనల ప్రకారం, మహిళలైతే ఉదయం 8 గంటల నుంచి 11 గంటల మధ్య నడిస్తే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అన్నింటి కంటే రోజంతా చురుగ్గా ఉండటానికి నడక మంచి మార్గం. నడక ఉత్సాహంగా ఉంచుతుంది.

# వారాహి అమ్మవారు విగ్రహం తొలగింపు తగదు



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణ శివారులోని అయ్యప్ప స్వామి దేవాలయం వెనకాల ఉన్న వారాహి అమ్మవారు విగ్రహాలను తొలగించడం పట్ల ఫారెస్ట్ అధికారులపై ఏపీ ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తోందని ఏపీఎమ్మార్పీఎస్‌రాష్ట్ర అధికార ప్రతినిధి ఏ సుధాకర్ మాదిగ తెలిపారు. భారతదేశంలోఅటవీశాఖస్థలాలలో ప్రాముఖ్యత చెందిన దేవాలయాలు ఎన్నో ఉన్నాయని,హిందు జనాభా ఎక్కువ కలిగిన దేశం వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ప్రభుత్వానికి విన్నవించారు. అదేవిధంగా ఎన్నికల ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారాహి అమ్మవారి ఆశీర్వాదంతోనే ఎన్నికల బడిలో దిగినారని, అటువంటి వారాహి అమ్మవారికి అవమానంజరిగిందని వెంటనే తిరిగి వారాహి అమ్మవారు గుడి నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏపీ ఎమ్మార్పీఎస్( దాసరి సువర్ణ రాజు వర్గం) నిరసన కార్యక్రమానికి పిలుపునిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు

# మొదటి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని పాత బజారలోషేక్‌అక్రమ్‌మేనల్లుడు బుధవారం మొదటి పుట్టినరోజు సందర్భంగా వారి స్వగృహంలోపుట్టినరోజుపండుగనుపురస్కరించుకొనిచిన్నారి చిరంజీవికి శుభాకాంక్షలుతెలిపారు. ఈకార్యక్రమంలోవైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు అన్వర్ బాషా, సిద్దయ్య, ఎంపిటీసీలు రౌఫ్, మహేశ్వర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, ప్రసాద్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాచుపల్లి ఖాదర్ బంగ్లా బ్రిడ్జి నిర్మాణ పనులపై మంత్రికి వినతి పత్రం

**సిద్ధవటం, మేజర్ న్యూస్ ;** మంగళగిరి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం సిద్ధవటం మండల టిడిపి నాయకులు మాజీ మండలాధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మరియు సిద్ధవటం సింగిల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు, టక్కోలి శంకర్ రెడ్డి, స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు తదితరులు మాచుపల్లి టూ ఖాదర్ బంగ్లా బ్రిడ్జి గురించి లోకేష్ తో మాట్లాడి అర్జీలు ఇవ్వడం జరిగింది. నందమూరి తారక రామారావు శంకుస్థాపన చేసిన ఈ బ్రిడ్జిని పూర్తి చేస్తే సిద్ధవటం మండలం, అట్లూరు మండలం, బద్వేల్ నియోజకవర్గం మొత్తం ప్రజలకు మరియు కడప టు బద్వేలు వెళ్ళు ప్రయాణికులకు మేలు జరుగుతుందని ఎన్నో సంవత్సరాల నుంచి రూపు దాల్చని ఈ బ్రిడ్జిని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రివర్యులు నారాలోకేష్ఎన్నికలముందుచేసినవాగ్దానాన్నినెరవేర్చాలని వారు కోరుకున్నారు.

# నల్లపురెడ్డి పల్లె కేబుల్ వైర్లు చోరీ

### వరస చోరీలతో ఆందోళనలో రైతన్నలు



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లి గ్రామంలో గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కేబుల్ వైర్లుచోరీ చేశారు. గ్రామానికి చెందిన గోపాలుగంగరాజురవి పెద్దన్న నల్లప్ప తోటల్లోని సుమారు 150 మీటర్ల కేబుల్వైర్లనుఅపహరించి తీసుకెళ్లారు. ప్రతినెలా నల్లపురెడ్డి పల్లె గ్రామంలో ఏదో ఒక రైతు తోటలో గుర్తించిన వ్యక్తులు కేబుల్ వైర్ చోరీ లకు పాల్పడుతూనే ఉన్నారు. కేబుల్ వైర్ల చోరీలు ప్రతి చోట జరుగు తున్నప్పటికీ సంబంధిత పోలీస్ అధికా రులు చూసి చూడనట్లు వ్యవహరి స్తున్నారే తప్ప కేబుల్ వైర్ల దొంగలను పట్టుకోవడం లేదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెల క్రమం తప్పకుండా గుర్తుతెలియని వ్యక్తులు కేబుల్ వైర్ల చోరీలు చేస్తూనే ఉన్నారు... ఇలా ప్రతినెల కేబుల్ వైర్లు చోరీలు చేస్తుండడం తో పంటలు ఎలా పండించుకోవాలని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా సంబంధిత పోలీస్ అధికారులు స్పందించి కేబుల్ వైర్లు చోరీలు గురికాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి రైతన్నలు కోరుతున్నారు

# పార్థివ దేహానికి నివాళులు అర్పించిన వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి



**రైల్వేకోడూరు రూరల్ మేజర్న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని సారామానుపోడు వడ్డీ పల్లిలో శుక్రవారం ఉదయం బీసీ నాయకులు బత్తల సుబ్రహ్మణ్యంతండ్రిబత్తలగంగయ్య ఆకస్మికంగామరణించారు. ఆయన పార్థివ దేహానికి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రైల్వేకోడూరు వైస్ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ ఆర్ వి రమణ, బత్తల మణి, బత్తల లక్ష్మయ్య, షఫీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి శ్రేణుల ఆధ్వర్యంలో కొత్తపల్లి శ్రీనాథరెడ్డి పుట్టినరోజు వేడుకలు

**పీలేరు మేజర్ న్యూస్:** కూటమి శ్రేణుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రముఖ నేత, పీలేరు ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం నాలుగు రోడ్ల కూడలిలో అంగరంగ వైభవంగా జరిగాయి.ప్రజా ప్రతినిధులు, కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున గజ పూలమాలతో అభినందించి,కేక్ కట్ చేసి ఆయనకు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం బొమ్మల జగదీష్, నల్లారి రియాజ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాలను అనుసరిస్తూ, అతి తక్కువ కాలంలోనే ఒక ప్రముఖనేతగా ఎదిగిఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా సంఘాన్ని నడుపుతూ వారి సమస్యలకు పరిష్కార మార్గం చూపిస్తూ అందరికి దగ్గర కావడం హర్ష ణీయమని అన్నారు.ఆయన మరిన్ని పదవులు అధిష్టించి, ఉన్నతశిఖరాలకు చేరాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అందరూఆకాంక్షించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులుకూటమి శ్రేణులు అనుబంధసంఘాలుమహిళలుకార్యకర్తలుఅభిమానులుఅందరూ పాల్గొన్నారు.



# 9న ప్రజా సమస్యల పరిష్కారానికే రెవెన్యూ క్లినిక్

### – తహశీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు తాహసిల్దార్ కార్యాలయంలో ఈనెల 9వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు (ప్రజా సమస్యల పరిస్కార వేదిక )రెవెన్యూ క్లినిక్ నిర్వహించబడునని తహశీల్దార్ సంజీవరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దువ్వూరు తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం రెవిన్యూ క్లినిక్ నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందరు పాల్గొంటారన్నారు. ప్రజలు పరిష్కారం కోసం వినతులు తాహసిల్దార్ కార్యాలయంలో సమర్పించ వచ్చన్నారు. ప్రజల వినతులు జిల్లా కేంద్రంకు వెళ్లకుండా రెవిన్యూ డివిజన్ అధికారి,కలెక్టర్కి స్థానిక కార్యాలయం నుండే ఆన్లైన్లో నమోదు చేసి పంపడం జరుగుతుందన్నారు. కావున దువ్వూరు మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సంజీవరెడ్డి కోరారు.

# రెండు బైక్లు ఢీ : ఇద్దరికీ గాయాలు

**తొండూరు మేజర్ న్యూస్ :** తొండూరు మండల పరిధిలోని బూచుపల్లి గ్రామం వద్ద శుక్రవారం సాయంత్రంరావాలకొలను నుంచి ఒక బైక్ మల్లెల నుంచి మరొకవైపు బైక్ రావడంతో బూచుపల్లి వద్దకు రాగానే రోడ్డుపైన గొర్రెలు ఉండడంతో లైటింగ్ సరిగ్గా కనపడకపోవడం రెండు బైకులు ఢీ కొనడంతో ఇరువురికి గాయాలయ్యాం. వీరిని హుటాహుటిన పులి వెందుల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు 108 వాహనంలో తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# పశు సంరక్షణకు ఆధునిక పద్ధతులు అవలంభించాలి

### – పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి డా.తిమ్మారెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** పశు సంరక్షణకు ఆధునిక యాజమాన్య పద్ధతులు అవలంభించాలని పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా ఎగ్జిక్యూటివ్ అధికారి డా.తిమ్మారెడ్డిఅన్నారు.శుక్రవారంస్థానికపంచాయతీ పరిధిలోని చింతలమడుగుపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లింగ నిర్ధారిత వీర్యం వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యం వినియోగం ద్వారా అధిక శాతం లేగ దూడలు జన్మిస్తాయని, దీంతో పాడి ఉత్పత్తి పెరిగి దీర్ఘకాల ఆర్థిక లాభాలుచేకూరుతాయని వెల్లడించారు.అలాగేలేగదూడల ప్రదర్శన నిర్వహించి,మంచి జాతి లక్షణాలు కలిగి శాస్త్రీయ యాజమాన్య పద్ధతులతో పెంచిన లేగ దూడలను గుర్తించి ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా.రవీంద్రానాథ్ రెడ్డి, వైద్యులు సాదీక్ బాషా, ఓబుల్ రెడ్డి, ఎంపిటిసి రహంతుల్లా, రైతులు పాల్గొన్నారు.

# మిట్స్ వర్శిటీలో ఆబ్జెక్ట్ డిటెక్షన్ అంశంపై హ్యాండ్స్ - ఆన్ వర్క్షాప్





**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల (మదనపల్లి ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం వారు ఐఈఐ వారి ఆధ్వర్యంలో యోలో మోడల్ ద్వారా ఆబ్జెక్ట్ డిటెక్షన్ అనే అంశంపై ఒక రోజు హ్యాండ్స్-ఆన్ వర్క్షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నై,ఎస్ఆర్ఎంయూనివర్సిటీకిచెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.వినోద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యోలో (కేవలం ఒక్కసారి మాత్రమే విశ్లేషించడం) మోడల్ ద్వారా చిత్రాలు,వీడియోల్లో వస్తువులను ఒక్కసారి విశ్లేషణతో వేగంగా,ఖచ్చి తంగా గుర్తించే విధానాన్ని విద్యార్థులకు ప్రాక్టికల్గా వివరించారు. గత కొన్నేళ్లుగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో యోలో మోడల్ కీలక పాత్ర పోషిస్తోందని,లైవ్ సెక్యూరిటీ కెమెరాలు, స్వయంచాలక వాహనాలు, ట్రాఫిక్ మేనేజ్మెంట్ వంటి అనేక రంగాల్లో ఇది విస్తృతంగా ఉపయోగించబడుతోందని తెలిపారు. అలాగే వస్తువుల స్థానాన్ని బౌండింగ్ బాక్సుల రూపంలో చూపించే ప్రత్యేకత గురించి వివరించారు.పరిశ్రమల్లో నాణ్యత పరిశీలన నుంచి వైద్య రంగంలోఎక్స్రేవిశ్లేషణ వరకు యోలో వినియోగం పెరుగుతోందన్నారు.చిన్నప్రాజెక్టులు ,ఇంటర్న్షిప్స్ చేయడం ద్వారా విద్యార్థులు పరి శ్రమ అవసరాలకు సిద్ధమై ఉద్యోగ నియామకాల లో మంచి ఫలితాలుసాధించవచ్చనితెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ ఎస్.పద్మ,కో-ఆర్డినేటర్ పి.ఉదయ్ కుమార్,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నాటు జామకాయ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు

**లింగాల మేజర్ న్యూస్:** నాటు జామకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు అని వైద్య నిపుణులు చెబుతున్నారు. మన గ్రామాల్లో సహజంగా పండే ఈ నాటు జామకాయలో విటమిన్ సి. అధికంగా ఉండటం వల్ల శరీరంలోని రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరం వంటి సాధారణ వ్యాధుల నుంచి రక్షణ కలిగిస్తుంది.నాటు జామకాయలో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. మలబద్ధకం సమస్య తగ్గి, పేగులు ఆరోగ్యంగా పనిచేస్తాయి. అలాగే ఇందులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో పేరుకుపోయే హానికరమైన టాక్సిన్లను బయటకు పంపించడంలో సహాయపడతాయి.మధుమేహ రోగులకు కూడా నాటు జామకాయ చాలా ఉపయోగకరమని వైద్యులు సూచిస్తున్నారు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడటంతో పాటు, ఇన్సులిన్ స్థాయిలను సమతుల్యం చేయడంలో తోడ్పడుతుంది. అలాగే గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో, రక్తపోటును నియంత్రించడంలో కూడా నాటు జామకాయ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.చర్మ ఆరోగ్యానికి నాటు జామకాయ ఎంతో మేలు చేస్తుంది. చర్మం కాంతివంతంగా మారి, ముడతలు తగ్గుతాయి. అలాగేజుట్టుబలంగా పెరగడానికి, జుట్టు రాలిపోవ డం తగ్గించడానికి కూడా ఇది సహాయ పడుతుంది. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండటం వల్లశరీరానికిఅవసరమైన పోషకాలు అందుతాయి. రోజూ ఒక నాటు జామకాయ తినడం ద్వారా శరీరానికి తగిన పోషణ అందించి, అనేక రకాల వ్యాధులను దూరంగా ఉంచుకోవచ్చని వైద్యులు సూచి స్తున్నారు. సహజ ఆహారాన్ని అలవాటు చేసుకుంటే ఆరోగ్యంతో పాటు దీర్ఘాయుష్షు కూడా సాధ్యమవుతుందని నిపుణులు చెబుతున్నారు.






## బిదినంచెర్లలో ఫ్రైడే- డ్రైడేపై అవగాహన

### - సబ్ యూనిట్ అధికారి : సిద్దయ్య

**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** బిదినంచెర్ల గ్రామములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఫ్రైడే- ఫ్రైడే సందర్భంగా ఇంటింటా ఫీవర్ సర్వే లార్వా సర్వే నిర్వహించి, ప్రజలకు దోమ కాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు వ్యాధి, ఫైలేరియా వంటి వ్యాధులు వచ్చును. అని ఫ్రైడే- ఫ్రైడే పాటించుట వలన దోమల వృద్ధిని అరికట్టవచ్చు అని, వారమునకు ఒకసారి తొట్లు, బానలు, డ్రమ్ములు మొదలగు వాటిని శుభ్రపరిచిన లార్వాదశలోనే దోమల్ని నాశనం చేయవచ్చును. ఊరిలో అందరూ ఒకే రోజు డ్రైడే ని పాటించిన యెడల దోమల్ని సమర్ధవంతంగా అరికట్టవచ్చని సిద్దయ్య అన్నారు. కార్యక్రమములో ఆరోగ్య విస్తరణ అధికారి సుకుమార్, సూపర్ వైజర్ లక్ష్మీదేవి సి.హెచ్.ఓ. దిల్ షాద్ ఆశా రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## ప్రభుత్వ సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలి

### - విధ్యార్థులు ఉన్నతస్థాయికీ ఎదగాలని ఆకాంక్ష

### - జడ్పీ పాఠశాలల్లో రాష్ట్ర ఆహార కమీషన్ ఛైర్మన్ తనిఖీలు



వేంపల్లె మేజర్ న్యూస్:ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్విని యోగం చేసుకుని విధ్యార్థులు ఉన్నతస్థాయికీ ఎదగాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమీషన్ ఛైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహాల్లో వసతులపై విధ్యార్థులతో ఆరాతీసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం వల్ల మధ్యాహ్న భోజనంలో విధ్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ వెంకట్రామిరెడ్డి, హెచ్ఎంలు శ్రీనివాస రెడ్డి, నాగాంజనేయులు, ఉపాధ్యాయులు ధర్మారెడ్డి, రవివర్మ, కిరణ్, చెరుకూరు శ్రీనివాసులు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఓబుళవారిపల్లి మండల పర్యటనలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నాగోతు రమేష్ నాయుడు



ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబుళవారిపల్లి లోని జడ్పీ హై స్కూల్ లో విహెచ్ పి ఆధ్వర్యంలో రామాయణం గ్రంధం మీద జరిగిన క్విజ్ పోటీలలో విజయతలకు బహుమతులు ప్రధానం చేయడానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు, తరువాత మండలంలోని పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ తో పలు సమస్యలు పైన బిజెపి నాయకులు నియోజకవర్గం మాజీ ఇంచార్జి గడ్డం చెంగల్ రాజు, మండల అధ్యక్షులు ముక్క రూపేష్ రెడ్డి తో కలసి చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు సురేష్ రాజు, హిమగిరి,శంకరయ్య, ఆదినారాయణ,రాఘవ (కౌన్సిలర్)సిద్ద రెడ్డి, కార్తీక్, వెంకట్ రెడ్డి, మల్లికార్జున, ధనుంజయ,హరి తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరు శంకర్‌కు పొన్నవోలు ఆర్థిక సాయం



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం బోడిశెట్టిపల్లి గ్రామానికి చెందిన మద్దూరు శంకర్ సోమవారం బైక్ ప్రమాదానికి గురై కడపలోని హిమాలయ హాస్పిటల్ లో అడ్మిట్ అయి చికిత్స పొందుతున్నాడు శుక్రవారం అతడికి విరిగిన చేతిని డాక్టర్ ఆపరేషన్ చేశారు. విషయం తెలుసుకున్న మాజీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు పొన్నవోలు సాంబశివారెడ్డి ఆయన సతీమణి పొన్నవోలు సులోచన ఇరువురు హాస్పిటల్‌కు వెళ్లి శంకర్‌ను కలిసి పరామర్శించారు. ఆపరేషన్ ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ రెండు నెలలు విశ్రాంతి అవసరమని తెలపడంతో జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్యంతో తిరిగి కోలుకోవాలన్నారు. అనంతరం ఆర్థిక సాయాన్ని అతడి భార్యకు అందజేశారు.

## విబిజీ-రామ్-జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

### - కేంద్రము 90శాతము నిధులు రాష్టము 10శాతము నిధులను యధావిధిగా కేటాయించాలి

**పులివెందుల మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుమేరకు ప్రజా ఆందోళనలో కార్యక్రమాల్లో భాగంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు పులివెందుల లోని స్థానిక ఆర్ అండ్ బి ఆవరణంలో కరపత్రాలు విడుదల చేసి ఉఫాధీహామీ పథకం పై కేంద్ర ప్రభుత్వ దాడిని నిరసిస్తూ రేపు 9 వ తారీకు పెద్ద ఎత్తున ఆందోళన అందులో భాగంగా ఏపీఓఆఫీసుల ముందు ధర్నాల కు తరలిరావాలని పిలుపునివ్వడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ కష్టజీవుల జీవనముకు ఎంతో ఉపయోగపడే మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీగ్యారంటీ పథకాన్ని నీరుగార్చాలని ఉద్దేశంతో మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారాలు వేసి విధంగా ఈ పథకాన్ని రూపొందించడం జరిగినది దీని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం ఎందుకనగా గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తే ఈ కొత్త పథకంలో 60 శాతం మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటికే అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 40% నిధులు వెచ్చించాలని ఈ చట్టం రూపకల్పన చేయడమైనది దానివల్ల ఉపాధి పథకం అనేది పేదలకు కేంద్ర విధానాల వల్ల భారీ నష్టం కలుగుతుంది గతంలో కూలీలకు గడార్లు, గంపలు, పారలు, తార్పాలిన్లు మెడికల్ కిట్లు, అందించేవారు ఈ మోడీ ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన తర్వాత అవన్నీ అటకెక్కినాయి. ఈ ప్రభుత్వముఈ పథకాన్ని తీసేయాలని కంకణం కట్టుకొని ప్రతి సంవత్సరం కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించుకుంటూ పేదలనోట్లోమట్టికోడుతూ వస్తున్నది దీని వలన పేదల పైన క్రూరదాడి చేయడమే మోడీ ప్రభుత్వఎజెండా ఇప్పటికైనా కనువిప్పు కలిగి గతంలో వచ్చే నిధులు శాతాన్ని తగ్గించకుండా యధావిదంగా కొనసాగించాలి 200 రోజులు పని దినాన్ని పెంచాలి, కూలి 700 రూపాయలు ఇవ్వాలి, పని ప్రదేశాల్లో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి పది లక్షల ఎక్స్ గ్రేషియాఇవ్వాలని అనేకడిమాండ్లపైనఈనెల9వ తారీఖున జరిగే కేంద్రాల్లో జరిగే ధర్నా కార్యక్రమాన్ని ఉపాధి శ్రామికులంతా కదలి రావాలని పిలుపునివ్వడమైనది. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, కృష్ణ బ్రహ్మం, వీరయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## పట్టణంలో ప్రధాన రోడ్లపై అక్రమణలు తొలగింపునకు శ్రీకారం

### - కదిరి రోడ్డులో మొదలైన పనులు - ట్రాఫిక్ పరిష్కారానికి చర్యలను స్వాగతిస్తున్న వాహనదారులు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెను ఏర్పాటు చేసిన అనంతరం పట్టణ ప్రధాన రోడ్లపై ట్రాఫిక్ చిక్కుముడిగా తయారైంది.దీంతో రోడ్లపైకి వచ్చే వాహనదారులు తీవ్ర సమస్యలు ఎదుర్కోవడం జరుగుతోంది.అదే క్రమంలో పట్టణ ప్రధాన మార్గాల్లో రోడ్లకి ఇరువైపులా తోపుడు బండ్లు,పుట్ పాట్ వ్యాపారులు,అడ్డదిడ్డంగా వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో సవ్యంగా రాకపోకలు సాగించాడానికి తీవ్ర సమస్యగా మారింది.అంతేకాకుండా జిల్లా కేంద్రం కావడంతో జిల్లా కలెక్టర్,ఎస్పీ,జాయింట్ కలెక్టర్,జిల్లా మంత్రి,ఎమ్మెల్యే లు,ప్రజా ప్రతినిధులు వస్తుండటంతోపాటు, మదనపల్లె,పుంగనూరు, పీలేరు,తంబళ్లపల్లి,రాయచోటి నియోజక వర్గం నుండి ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు.అంతే కాకుండా పొరుగు రాష్ట్రాలైన అటు కర్ణాటక రాజధాని బెంగుళూరు,తమిళనాడు రాష్ట్రంకు మదనపల్లె నుండి నిత్యం రాకపోకలు జరుగుతున్నాయి.అలాగే పట్టణం శరవేగంగా విస్తరిస్తున్న ఐదు దశాబ్దాల క్రితం వేసిన రోడ్లు మాత్రమే ఉండడం,పట్టణంలో రోజురోజుకు వాహనాలు,వాహన వినియోగదారులు గణనీయంగా పెరుగుతూ ఉండడం,విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు అధికం కావడంతో ట్రాఫిక్ సమస్య సంకటంగా తయారైంది.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఇటీవల ట్రాఫిక్ అడ్వైసరి



కమిటీ సమావేశం ఏర్పాటు చేసి అధికారులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు వెంటనే చర్యలు చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు.ఇందులో భాగంగానే ప్రధాన మార్గాలకు ఇరువైపులా మురుగునీటి కాలువల ఉన్న వరకు అక్రమణలను తొలగిస్తున్నారు.ప్రస్తుతం కదిరి రోడ్డులో తొలగింపు ప్రక్రియ పనులు కొనసాగుతున్నాయి.ప్రధాన మార్గాలపైన వున్న చిన్నచెట్లను తొలగిస్తేనే రోడ్డు వైశాల్యం పెరిగి వాహనాల రాకపోకలకు ప్రయోజనం ఉంటుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.ఏదేమైనా ఎట్టకేలకు ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం చేపట్టిన చర్యలను,పుర ప్రజలు వాహనదారులు స్వాగతిస్తున్నారు.

## అమీర్ యూసఫ్ ఇ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు

### - పాల్గొన్న మదనపల్లె వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : శుక్రవారం పవిత్రతకు,ముస్లింల మత ప్రార్థనలకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన వుందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.పండుగ రోజు ఏవిధంగా ప్రార్థనలకు హాజరవుతారో అదేవిధంగా శుక్రవారం మత ప్రార్థనలు చేయడం ప్రతి ముస్లిం విధానమని మదనపల్లె మండలం కొండామర్రిపల్లి దేవిరెడ్డిగారిపల్లి అమీర్ యూసఫ్ ఇ మసీదులో ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా మదనపల్లె వైయాస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.అనంతరం స్థానిక వైసిపి నాయకులతో సమావేశమై యోగక్షేమాలను తెలుసుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ వైఎస్ఆర్సిపి ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ తోపాటు సయ్యద్ బాషా,సయ్యద్ హమీద్,నవార్ అహమ్మద్,ఖాదర్ అలీ, అయూబ్, రఫీ, మస్తాన్,అనీస్, ఆరీఫ్,జాకీర్ నవాజ్,నూర్ మొహిద్దీన్, ఫక్రుద్దీన్, యూనస్,ఖాదర్ బాషా,జైనుద్దీన్,సత్తార్ బేగ్,నసీర్,ఖిజార్ ఖాన్,ఫయాజ్, యాసీన్, జబీవుల్లా, ఇలియాస్,షానవాజ్,హబీబ్ పాల్గొన్నారు.

